విశాలాంధ్ర

705587

సంపుటి 3 ★ విజయవాడ: శుక్రవారం; జూన్ 18; 1954 ★ సంచిక 73

పాక్ - భారత సరిహద్దు ఘర్షణలో ఒక పోలీసు మరణం

అమృత్‌సర్, జూన్ 17

భూకంపగ్రస్త ఆ ప్రాంతంలో భారత-పాకిస్థాన్ సరిహద్దు పోలీసులమధ్య జరిగిన ఘర్షణలో జరిగిన కాల్పుల ఫలితంగా భారతీయ పోలీసు శృంగారసింగ్ చనిపోయాడు. మరిద్దరు గాయపడ్డారు.

అమృతసర్ (భారతదేశం) లాహోర్ (పాకిస్థాన్) అధికారులు నిన్న సమావేశమై ఈ కొట్లాటను నిలిపివేశారు.

తూర్పు బెంగాల్ పరిస్థితిపై చర్చ

ఒక రోజును వేటాయించేందుకు పాక్ ప్రధాని హామీ

కరాచీ, జూన్ 17

తూర్పు బెంగాల్‌లో గవర్నర్ పరిపాలన విధించినందుకు అసమ్మతిగా వాయిదా తీర్మానాన్ని తేవాలని కోందుకు పాకిస్థాన్ రాజ్యాంగ నిర్ణయ సభాసభ్యులు కోరగా, అందుకొక రోజు ప్రత్యేకించుకొనని నేడు ఆ సభలో పాక్ ప్రధాని మహమ్మదాలీ హామీ ఇచ్చారు.

ఇండోచైనా సభను ముగించవద్దని బ్రిటన్ అమెరికాలకు వినతి

పారిస్‌నుండి జెనీవాకు జార్జి బిదా హుటాహుటి పయనం

తమ షట్సూత్ర ప్రణాళికను ఆమోదించాలని చైనా ప్రధాని ప్రతిపాదన

జెనీవా, జూన్ 16

ఇండోచైనా సమావేశాన్ని భగ్నపరచవలదని బ్రిటన్, అమెరికాలను అర్థించడానికై మాజీ ఫ్రెంచి విదేశాంగ మంత్రి జార్జి బిదా నేడు హుటాహుటి పారిస్‌నుంచి జెనీవాకు తరుగెత్తి వచ్చాడు. నేటి సభలో పరిష్కారం కుదరకుంటే సమావేశాలు ముగించాలని సోమవారంనాటి సభలో బ్రిటిష్ ప్రతినిధి ప్రతిపాదించడం, అమెరికా దానిని సమర్థించడం జరిగింది.

ఇండో-చైనా సమస్యను పరిశీలించేటందుకై జరుపుతున్న తొమ్మిది రాజ్యాల రహస్య సమావేశం నేడు జెనీవాలో పద్నాలుగోమారు బ్రిటిష్ విదేశాంగమంత్రి ఆంథోనీ ఈడెన్ అధ్యక్షతక్రింద జరిగింది.

చైనా ప్రధాని చౌ ఎన్ లై సమావేశంలో ప్రసంగిస్తూ తాను ఇదివరలో సమావేశం ముందుంచిన షట్-సూత్ర ప్రణాళికను ఆమోదించవలసిందిగా కోరాడు.

గతంలో చౌ ఎన్ లై ప్రతిపాదించిన ప్రణాళిక ఇది.

1. వియత్నాం, లావోస్, కంబోడియాలలో ఒకే పర్యాయం యుద్ధ విరమణ జరగాలి.

2. ఉభయపక్షాల సైనికుల్నీ గుమికూర్చాలి.

3. కొత్త సేనలను తీసుకురాకుండా నిషేధించాలి.

4. ఉభయపక్ష సైన్యాధిపతుల సమష్టి సంఘాలను, తటస్థరాజ్యాల సంఘాన్ని ఏర్పరచాలి.

5. హామీలు.

6. యుద్ధ ఖైదీలను ఇతర పౌర ఖైదీలను విడుదలచేయాలి.

చౌ-ఎన్-లై ఉపన్యాసం జరుగుతున్న సమయానికి మాజీ ఫ్రెంచి విదేశాంగమంత్రి జార్జి బిదా విమానంలో జెనీవాకు పరుగెత్తి వచ్చాడు. అయిదు వారాలుగా జరుగుతున్న ఇండోచైనా సమావేశాన్ని తొందరపడి నిలిపివేయవద్దని బ్రిటిష్, అమెరికను ప్రతినిధివర్గాలవారిని అర్థించడానికై పరుగెత్తివచ్చాడు. ఈ అయిదు వారాలూ జెనీవా సమావేశంలో తాను తీసుకొన్న దృక్పథాన్ని సమర్థించుకొనేటందుకై ఫ్రెంచి పార్లమెంటులో ఎన్నో ప్రయత్నాలుచేసినవిఫలుడయ్యాడు. అందువల్ల నూతన ప్రభుత్వం చర్చలనుకొనసాగించదలచకచ్చునని, తొందరపడి సమావేశాన్ని భగ్నపరచవద్దని బ్రిటిష్-అమెరికాలను కోరడానికి ఆయన వచ్చాడనీ తెలుస్తోంది.

బుధవారం జరుగనున్న 9 రాజ్యాల 14 వ రహస్యసమావేశం ఫలవంతం కాకపోతే ఇండోచైనాపై జరుగుతున్న చర్చలను నిరవధికంగా వాయిదా వేయాలని మొన్న సోమవారంనాడు బ్రిటిషు - అమెరికన్ ప్రతినిధులు ప్రతిపాదించారు. ఆ భయంతోనే బిదా పరుగెత్తి వచ్చాడు.

నేటి సమావేశం నాలుగున్నర గంటలు కాలం జరిగింది. మరల శుక్రవారం సమావేశం జరపడానికి నిశ్చయం తీసుకొన్నారు.

ఇండోచైనాపై జరుగుతున్న తొమ్మిదిరాజ్యాలసభ ముగిసిన తర్వాత కూడా యుద్ధవిరమణను సాధించేందుకై ఆయారాజ్యాలు తమ తమ ప్రతినిధులను నియమించవచ్చుననీ, అవిధంగా చేస్తే సమావేశం నిలిపివేసినట్లుకాబోదనీ భావించబడుతుంది. బ్రిటన్, అమెరికాలు సమావేశం ముగించాలంటూ తెచ్చిన ప్రతిపాదన ఫ్రాన్స్ ప్రజలలో తీవ్ర వ్యతిరేకతకు తావీయవచ్చునని, రాబోయే ప్రభుత్వం చర్చలను కొనసాగించదలచవచ్చునని, అందువల్ల ఆ ప్రతిపాదనపై ఒత్తిడి తేవద్దని ఫ్రాన్స్‌లోని ప్రస్తుత తాత్కాలిక మంత్రివర్గం బ్రిటన్, అమెరికాలను కోరింది.

లావోస్‌లోని ఫ్రెంచి సేనలను గుమికూర్చడానికై వెళ్ళుతూ, అక్కడున్న వియత్మిన్ సైన్యాలను మాత్రం పంపించివేయాలంటూ లావోస్ ప్రతినిధివర్గం నేటి సమావేశంలో చెప్పినట్లు తెలుస్తుంది. ఇంతవరకు లావోస్‌నుంచి వియత్మిన్ సైన్యాలను తీసుకుపోవాలనే డొక్కతేలే లావోస్ ప్రతినిధులు కోరుతున్నారు.

లావోస్‌లో పాథెట్ లావోస్ ప్రభుత్వ ఆధీనంలోని ప్రజాసేనలు విముక్తియుద్ధాన్ని సాగిస్తున్నాయేగాని వియత్మిన్ సైన్యాలు అక్కడలేవనీవానిని పిలిపించే సమస్యయే రాదని వియత్మిన్ ప్రతినిధులు వాదించారు. యుద్ధ విరమణ జరిగాక పాథెట్ లావోస్ ప్రజా సైన్యాన్నీ, ఫ్రెంచి సైన్యాన్నీ కూడ గుమికూర్చాలనేది వారి అభిప్రాయం.

నేటి సమావేశంలో కంబోడియా ప్రతినిధి తన దేశ సమస్యను ప్రత్యేకంగా పరిశీలించాలనీ, అచ్చటినుంచి వియత్మిన్ సేనలను తీసుకుపోవాలనీ ఉపన్యసించాడు.

ఈడెన్‌తో చౌ-ఎన్-లై సమావేశం

జెనీవా, జూన్ 14

నేటి ఉదయం చైనా ప్రధాని చౌ-ఎన్-లై బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఆంథోనీ ఈడెన్‌ను కలుసుకొని ఇండోచైనా సమస్యలను చర్చించారు. ఈ సమావేశానికి పూర్వం ఈడెన్ అమెరికా ప్రతినిధి వర్గనాయకుడు బెడెల్ స్మిత్‌నూ, ఫ్రెంచి ప్రతినిధివర్గ నాయకుడు జీన్ చౌవెల్‌నూ కలుసుకుని మాట్లాడాడు.

'యుద్ధవిరమణ నిబంధనలకు దక్షిణకొరియా కట్టుబడదు'

కొరియా చర్చల వైఫల్యంమీద దక్షిణ కొరియా విదేశాంగమంత్రి ప్రకటన

జెనీవా, జూన్ 16

దక్షిణ కొరియా విదేశాంగ మంత్రి ప్యున్ యుంగ్ తై నేడొక పత్రికా విలేఖరుల సభలో ప్రసంగిస్తూ కొరియా యుద్ధవిరమణ నిబంధనలకు తన ప్రభుత్వం కట్టుబడి వుండవలసిన బాధ్యత లేదన్నాడు. ఈ ప్రకటన కొరియా యుద్ధంలో దక్షిణ కొరియా తరపున యుద్ధం చేసిన 16 రాజ్యాలవారిలో చాల ఆదుర్దా కలిగించింది.

ప్యున్‌యుంగ్ తై పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పంకొమ్మిది రాజ్యాలసమావేశం విఫలమయిందికనుక, తమ ప్రభుత్వం తనకిష్టం అయిన చర్యలను తీసుకోగలుగుతుందంటూ ఇలా అన్నాడు:

"దక్షిణకొరియా తీసుకొనే సైనిక చర్యలు ఆత్మరక్షణకేగాని, దాడి రూపంలో వుండవు.

"ఉత్తర కొరియా నుంచి చైనా సైన్యాలు వాటంతటవి పోతే సరి, లేకపోయేటట్లుచేస్తాం.

"దేశంలో ఒక భాగాన్ని చైనాతన బలంగా ఆక్రమిస్తుంటే ప్రతిఘటించే అధికారాన్ని మా ప్రభుత్వం వదులుకోదు."

చైనాపై మీ ప్రభుత్వం యుద్ధం ప్రకటిస్తుందా అని ఒకరు ప్రశ్నించగా "యుద్ధప్రకటన లేకపోయినా చైనాతో యుద్ధం జరుగుతూనే వుంది"ని ప్యున్ అన్నాడు.

యుద్ధవిరమణ ఒడంబడికను తన ప్రభుత్వం పాటించనక్కరలేదనడానికి ప్యున్ రెండు కారణాలను చెప్పాడు. కొరియాను రాజకీయంగా ఐక్యపరుచేటందుకు జరిగిన సమావేశం విఫలం అయిందనే దొకటీ, యుద్ధవిరమణపత్రం మీద సంతకాలు పెట్టిన 90 రోజుల లోపున రాజకీయ సమావేశం జరగాలన్న కాలపరిమితి దాటిపోయిందనేది రెండో కారణంగా ప్యున్ చెప్పాడు.

కమ్యూనిస్టులతో జరిపే చర్చలు సఫలం కావుకనుక, అటువంటి సమావేశాలవసరమని ప్రపంచం అంతా భావిస్తూందని ప్యున్‌యుంగ్ తై అన్నాడు.

చర్చలకులసులు యుద్ధం జరగాలని ప్రపంచం కోరుతున్నదా అని ఒకరు ప్రశ్నించగా ప్యున్ ఇల్లా అన్నాడు.

"నన్నేం అడగొద్దు మీ యిష్టం వచ్చినట్లు అర్థం చేసుకోండి. ఆ ప్రశ్నకు నేను సమాధానం ఇస్తే వన్నె యుద్ధోన్మాది అనేస్తారు."

ఈ ఉపన్యాసంమీద కామన్వెల్తు ప్రతినిధులలో ముఖ్యులొకరు వ్యాఖ్యానిస్తూ నిన్న పదహారు రాజ్యాలు సంతకం పెట్టిన ప్రకటనకది విరుద్ధంగా వుందని అన్నాడు.

ప్యున్ ప్రకటనను వెంటనే నిరాకరించవలసిందిగా కోరుతున్నామని వేరొక రాజ్యప్రతినిధి అన్నాడు.

డా. సింగ్మన్‌రీ అనంద ప్రకటన

సియోల్ (ద. కొరియా) జూన్, 16

కొరియా చర్చలు విఫలంగా కావడం "కమ్యూనిస్టు వ్యతిరేక శక్తులకు సైతికంగా ఒక మహత్తరవిజయము"నని దక్షిణ కొరియా అధ్యక్షుడు డా. సింగ్మన్‌రీ ఒక ప్రకటన చేశాడు.

చర్చలు ముగించాలని తీర్మానించి నందుకు వి. రా. స. రాజ్య ప్రతినిధులను అభినందిస్తూ మాడో ప్రపంచ యుద్ధం రాకుండా చేసినటందుకై ఏదో విధంగా సంధి చేసుకోవాలని స్వతంత్ర రాజ్యాలు తాత్రళుపడడం లేదని, కమ్యూనిస్టు రాజ్యాలు ద్రోహపూరితమని రీ ఆనందం ప్రకటించాడు.

"కమ్యూనిస్టుల లెవరింపులకుగాని, ఏదోవిధంగా చర్చలను తిరిగి ప్రారంభింప చేయాలని ఇతర రాజ్యాలు పన్నుతున్న ప్రయత్నాలకుగాని అమెరికా ప్రభుత్వం తలవొంచదు"నని అభిప్రాయపడ్డారు డాక్టరు రీ తన ప్రకటనలో తెలిపారు.

వాతావరణం ఎదురు తిరుగుతున్న కొద్దీ శివాలెత్తుతున్న కాంగ్రెస్‌నాయకులు

దుగ్గిరాల నియోజకవర్గంలోని వివిధ కేంద్రాలలో పరిస్థితి కమ్యూనిస్టుపార్టీకి అనుకూలంగా మారుతున్న వైనం

[విశాలాంధ్ర ప్రత్యేక విలేఖరి]

తెనాలి, జూన్ 17

దుగ్గిరాల నియోజకవర్గంలో ఎన్నికలు తేదీ దగ్గరపడేకొద్దీ సహజంగా ప్రచారం ఉధృతంగా సాగుతోంది. ఇరు పక్షాలూ కరపత్రాలు జోరుగా విడుదల చేస్తున్నారు. మంత్రులూ, మాజీ మంత్రులూ ప్రభుత్వ పోలీసు సిబ్బంది ముందు వెనకల నడుచుకుంటూ ఓటర్లవైపు దాడి ప్రారంభించారు. అక్కడక్కడా ప్రజల్ని రెచ్చగొట్టి కలుషిత వాతావరణం కలిగించేందుకు కూడా కాంగ్రెసు నాయకులు సిద్ధమవుతున్నారు.

"అడీ గుడ్డకంటె రోడ్లు ముఖ్యాలు" అనే వాక్యంతో ప్రారంభించి ఒక కరపత్రిని, "కమ్యూనిస్టుల రాక్షస కృత్యాలు" అంటూ మరొక కరపత్రం యింకా ఇలాంటివే ఒకటి రెండు జిల్లా కాంగ్రెసు సంఘం పేరుతో వెలువరించేశారు. నేటి కాంగ్రెసు ప్రభుత్వపు దౌర్భాగ్య విధానాలను పేర్కొనే సాహసంలేక పాచిపాటల్ని అవాకుల్ని కల్గించిన ఈ కరపత్రాల విలువెంతో వేరుగా చెప్పనక్కరలేదు.

పోతే మంత్రులు ఇద్దర్ని పిలిపించి, మురపించి, మురిపించి శుష్క ప్రియాలు మాట్లాడుతూ నానా తంటాలు పడుతున్నారు. "తా చెడ్డ కోతి కడమెల్ల చెరచినట్లు" నీతి నియమాలను మాట నిలకడనూ విస్మరించిన మంత్రులు గ్రామ పెద్దల్నిగూడా అదే మార్గం పట్టించివాళ్ళిరువురూ ప్రజలముందు ఎందుకూ పనికరాని వాళ్ళనుగా ఎలా చేయటమా అని ఆలోచిస్తున్నారు.

మంత్రి శ్రీ కట్టాశి లక్ష్మయ్యగారు తమ ప్రదేశాలలో పరలోక సరకొత్త నినాదం లేవనెత్తారు. వారలా అన్నారు.

"కేంద్రం ఉన్నది కాంగ్రెసు ప్రభుత్వం. రాష్ట్రం మొత్తంమీద అధికారంలో ఉన్నది కాంగ్రెసు. అందుచేత ఇక్కడ కమ్యూనిస్టును గెల్పించినా ఏమీ లాభంలేదు. జాగా ఆలోచించండి.

ప్రజలను రెచ్చగొట్టేధోరణి

వాతావరణంలో తేడాలు చుక్కెదురవుతున్న కొలదీ శివాలెత్తిన ప్రవర్తనలుగూడా పెరుగుతున్నాయి. ప్రజల్ని ఎన్నివిధాల రెచ్చగొట్టగలంటే అన్ని విధాలా ప్రయత్నించి వచ్చే ఓట్లను గూడా రాకుండా చేసుకొనటంలో "బుద్ధిమంతులు" చదలవాడ పిచ్చయ్య, భగవంతరావు, వెంకట్రాజు, కూర్మయ్య అల్లాటి సత్యనారాయణ ప్రభృతులు. పేరికలవూడిలో మొదటి ఘనులిద్దరూ యాదవుల్ని గురించి అసభ్యంగా మాట్లాడి వారిచే తన్నులు తినబోయే స్థితికి తయారయ్యారు. మంచికల పూడిలో భగవంతరావు గొడవపడుతుని పడుపుప్రవృత్తితో పోల్చి వారిచేత "ఛీ" అనిపించుకు బయటపడ్డాడు.

దావులూరులో ఎలాగైనా ప్రజల్ని రెచ్చగొట్టి గల్లంతులేవాలనే కతితో మద్యపాన నిషేధం కోరే ముంతెల వెంకట్రాజుగారు గ్రామపెద్దల సహవాసంతో ఒక మీటింగుపెట్టి పరమపంచాలంగా తిట్టి ఒక పెద్దమని షెరరో "మీగాడవ చెప్పకోరాదా" అంటే మనకరర్నో తన ప్రాగుబోతు మిత్రుడిచేత కొట్టించాడు. ఇక కూర్మయ్యగారు పిచ్చిపిచ్చిగా మాట్లాడటం "నీబ్రతుకేమిటి నినేమిటని" నిలవేసిన హాస్యపేట, మున్నంగి మొదలైన చోట్ల సమస్యాపూరణాలు పెట్టబోవటం మామూలు అయింది.

రంగాగారి సమస్యాపూరణాలు

ఇకకృష్ణాజిల్లాలో కాంగ్రెసుపార్టీకి దిండుకు కల్పించి ఆశపడుతాడేగు. ఏనా రంగాగారు కవిపండ్ల వారిల్లా రెండు చేతులూ జోడించి నమస్కార బాణంవేసి గ్రామగ్రామం తిరుగుతూనే వున్నారు. రంగాగారి అంతటి అఖిలభారత నాయకుడు తీరా చేతులు కాల్చుకుని ప్రచారానికి దిగింతరువాత డిపాజిట్టు అయినా రాకపోతుంటే మరీ ఘోరం అవుతుందని ఆ లక్ష్యంకోసమే అనేక అవస్థలు పడుతున్నారు. కాంగ్రెసుకు వ్యతిరేకంగా వున్న వాతావరణం కమ్యూనిస్టులకను కూలంగా మారి తమకు వచ్చేటట్లు గూడా సన్నగిల్లుతున్నాయి గనుక వీరు కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా ప్రచారాన్ని జోరు చేశారు. ఆ పంచాంగం వల్లించే విజయరాజకుమార్, పీరాచారిగార్లను విచ్చలవిడిగా ప్రజలపై విడిచి పెట్టారు.

బుర్రిపాలెంలో నీరాచారి వుమ్మడి మీటింగుకు సవాల్ చేస్తే కమ్యూనిస్టులు అంగీకరించి అందుకు 16 వ తేదీ రాత్రి నిర్ణయించారు. తీరా ఆ రాత్రి కమ్యూనిస్టులు మీటింగుకనిపోతే ఆ చాయల కనపడకుండా పోయాడు.

రంగాగారి ప్రతిష్ఠ నిలిపేందుకైతే మంత్రం మురిగిపోయి పెట్టెలో ఓటేయకుండా వేయాలనే ధోరణి వారి అనుచరుల్లో ప్రబలుతోంది.

కమ్యూనిస్టుపార్టీ ప్రచారం

కమ్యూనిస్టుపార్టీ కరపత్రాల ద్వారానూ, నాయకుల ఉపన్యాసాల ద్వారానూ తన కార్యక్రమాన్ని ప్రచారం చేయటానికీ, రాజధాని, హైకోర్టూ, ప్రాజెక్టులూ, రాజకీయ బాధితుల భూములు మొదలైన వాటిపై ఆంధ్ర ప్రభుత్వపు విచ్ఛిన్న వైఖరిని విరితం చేయటానికీ పూనుకున్నది. కాంగ్రెసు నాయకులే స్వార్థ ప్రయోజనాలకు ప్రాకులాడి ప్రజలపట్ల కష్టం చేకూర్చుతున్నారో అనుట పెట్టింది.

గత రెండు మూడు రోజులుగా కమ్యూనిస్టుపార్టీకి అనుకూలంగా రాజకీయ వాతావరణం ఖచ్చితమైన మార్పు కనబడుతోంది. కుల తత్వాన్ని, స్వార్థ ప్రయోజనాన్నీ, రెచ్చ

(మిగతా 4 వ పేజీలో)

నీరానుంచి తెల్ల చక్కెర

శాసనసభ్యుని ప్రణాళికపై ప్రభుత్వ పరిశీలన

కర్నూలు, జూన్ 17

నీరానుంచి తెల్లచక్కెర తయారు చేసే విధానంపై కృషికార్ లోక్‌పార్టీ శాసనసభ్యుడు శ్రీ వెంకటయ్యగారు ప్రభుత్వానికి ఒక ప్రణాళిక సమర్పించారని, దానిని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మద్యనిషేధశాఖా మంత్రి శ్రీ కట్టాభి రామారావుగారు నేడు పత్రికలవారికి తెలియజేశారు. ఇదిగాని సాధ్యమైతే, గీతపనివారికి, ప్రభుత్వానికిగూడా లాభదాయకమని, ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తుందని అన్నారు. (వి. వి.)

పంచాయితీల నిర్వహణపై చర్చ

సిమ్లాలో వివిధ రాష్ట్రాల స్వపరిపాలనశాఖామాత్యుల సమావేశం

కర్నూలు, జూన్ 17

రాష్ట్రాలలో పంచాయితీ బోర్డుల వ్యవహారాలను చర్చించేందుకై వివిధ రాష్ట్రాల స్వపరిపాలనశాఖా మంత్రుల సమావేశం ఈనెల 25, 26 తేదీలలో సిమ్లాలో ఏర్పాటుచేయబడింది.

పంచాయితీబోర్డుల నిర్మాణం, వాటి అధికారాలు, అధికారాల సక్రమ నిర్వహణ, పంచాయితీల ఆర్థిక వనరులు, అవి చేయవలసినపనులు ముఖ్యమైన అంశాలను ఈసమావేశంలోచర్చిస్తారట. వివిధ రాష్ట్రాల పంచాయితీల భోగట్టాను సేకరించే శాశ్వత సంస్థ కేంద్రంలో వుండాలా అనే విషయం, పంచాయితీల నిర్వహణపై సమగ్రశాసనం తెచ్చే విషయం కూడా ఈ సమావేశంలో చర్చిస్తారని తెలుస్తున్నది. (వి. వి.)

కమ్యూనిస్టు దేశాలతో వ్యాపార సంబంధాలు

ఏర్పరచుకొనకపోతే 'లాభం' లేదని ఐసెన్‌హోవర్‌కు జ్ఞానోదయం

వాషింగ్టన్, జూన్ 16

"మన మిత్రదేశాలన్నీ తమతమ వ్యాపార విధానాలను మార్చుకోవాలి. రష్యా అనుచరదేశాలన్నిటినీ రష్యానుండి విడదీసేందుకు తగినట్లుగా మనం మన వ్యాపార విధానాన్ని రూపొందించుకోవాలి" అని ఈవేళ అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ అన్నాడు.

వారం వారం జరిగే పత్రికా విలేఖరుల గోష్ఠిలో, ఐసెన్‌హోవర్ ఇంకా యిలా చెప్పాడు:

"చెకోస్లవేకియా, బల్గేరియా, చైనా లాంటి దేశాలు బహిర్ప్రపంచాన్ని గూడా చూచేట్లు చెయ్యాలి. ఈ కమ్యూనిస్టు దేశాలతో వ్యాపారం చెయ్యొద్దనుకుంటూ పాశ్చాత్య రాజ్యాలు చేతులు ముడుచుకూర్చుంటే, ఆ దేశాలకూ రష్యాకూ వున్న సంబంధాలు మరింత పటిష్ఠం అవుతాయి."

హైడ్రొజన్ బాంబు తెచ్చిపెట్టిన సమస్యలు

ఎవరూ పరిష్కరించలేదని చర్చిల్ జవాబు

లండన్, జూన్ 15

అట్లాంటిక్ కూటమి దేశాలుగాని, సోవియట్‌గాని సరిగా పరిష్కరించలేని సమస్యలు ఎన్నో హైడ్రొజన్ బాంబు సృష్టివల్ల ఉత్పన్నమయ్యాయని బ్రిటిష్ ప్రధాని చర్చిల్ నేడు కామన్సు సభలో ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పాడు.

అణుబాంబులనుగాని, హైడ్రొజన్ బాంబులనుగాని, పెరల్ హార్బరులో వలె హఠాత్తుగా ఉపయోగించడంవల్ల, ఏదైనా మిత్రదేశ కేంద్ర ప్రభుత్వ స్థానం నాశనమైపోతే, అది ప్రత్యామ్నాయ పరిపాలనకొనసాగించుకోడానికి ఎలాంటి పథకాలను అట్లాంటిక్ కూటమిదేశాలు ఆలోచించాయని ఒక లేబరుపార్టీ సభ్యుడు అడిగిన ప్రశ్నకు చర్చిల్ పై విధంగా జవాబిచ్చాడు.

చర్చిల్ ఇంకా ఇలా అన్నాడు:

"అలాంటి ప్రమాదాలు ఎదుర్కొవలసింది సహజంగా ఆయా ప్రభుత్వాలే. అలా అని అట్లాంటిక్ రాజ్యాలు ఈ విషయమై ఏమీ ఆలోచించకుండా కూర్చోవు."

25.వ.తేది విడుదల

954 జూన్ 18 శుక్రవారం
జయ సంవత్సర
జ్యేష్ఠ జహుళ
విదియ సా. 5-31
పూర్వాషాఢ సా. 4-19

విశాలాంధ్ర

18-6-54 శుక్రవారం

తలపొగరు

ఫ్రెంచి ఇండియా స్థావరాల భవిష్యత్తుపై భారత - ఫ్రెంచి ప్రభుత్వాల మధ్య పారిస్‌లో జరిగిన సంప్రతింపుల సైఫల్యాన్ని గురించి మేము యీ నెల 7 వ తేదీ సంపాదకీయంలో యిలా వ్రాశాం :

"ఫ్రెంచి ఇండియా స్థావరాల్లో ఉత్పన్నంగా విజృంభించిన ప్రజా ఉద్యమాన్ని అణచేయడానికి ఫ్రెంచి ప్రభుత్వానికి కొంత వ్యవధి కావలసివచ్చింది. పారిస్ చర్చలందు ఉపయోగపడ్డాయి. ఇకమీదట ఫ్రెంచిపాలకులు ప్రజా ఉద్యమాన్నణచేందుకు కొత్త పద్ధతులవలంబించవచ్చు. మరింత కఠినమైన నిర్బంధచర్యలకు దిగవచ్చు."

ఆనాడు మేము చెప్పినమాట ఈనాడు నిజమైంది. ఫ్రెంచి సైనికులతోను, ఆయుధ సామగ్రితోను బుధవారంనాడు పుదుచ్చేరిలో ఒక ఓడ దిగింది. ఇక మీదట ప్రతి పోలీసు స్టేషన్ ఒక ఫ్రెంచి అధికారి క్రింద ఉంటుంది.

పారిస్‌లో ఒకవైపు ఫ్రెంచి అధికారులు భారత ప్రతినిధి వర్గంతో సంప్రతింపులు జరుపుతూండగానే ఫ్రెంచి ఇండియా లో ప్రజా ఉద్యమాన్నణచేందుకు సైకుల్నీ ఆయుధ సామగ్రినీ పంపడానికి ఏర్పాట్లు చేసుకున్నట్లు ఈ ఉదంతం స్పష్టం చేస్తూంది.

పుదుచ్చేరిలో దిగినవారు ఫ్రెంచి సైనికులుకారనీ, శాంతి-భద్రతల రక్షణకై పంపబడ్డ పోలీసులేననీ ఫ్రెంచి విదేశాంగ కార్యాలయంనుంచి వెలువడిన ప్రకటన కేవలం బుకాయింపు.

లోగడ ఫ్రెంచి ఇండియా సరిహద్దుల్లో భారత పౌరుల మీద, సంలీనోద్యమ నాయకుల మీద అనేకసార్లుజరిగిన రాజ్యహింసా చర్యలను భారత ప్రభుత్వం నిరసించినప్పుడు, అవన్నీ కల్పిత కథలని ఫ్రెంచి ప్రభుత్వం బుకాయించలేదా? తమ అఘాయిత్యాలను సమర్థించుకోడానికి వారెన్న అబద్ధాలాడలేదు? అలాగే యిప్పుడు కూడా వారు బుకాయిస్తున్నారు.

భారత ప్రభుత్వం ఇంతవరకు అవలంబించిన సామరస్య వైఖరినీ, సంప్రతింపులద్వారా తమకు లభించిన మూడువారాల వ్యవధినీ ఉపయోగించుకొని ఫ్రెంచి ప్రభుత్వం యింత తలపొగరుతో వ్యవహరిస్తూంటే చూస్తూ ఊరుకోజాలం.

మాటిమాటికీ సాత ఒడంబడికల ప్రసక్తి తెచ్చి, వాటిని ఉల్లంఘించ వద్దని భారత ప్రభుత్వానికి హితబోధలు చేసే ఫ్రెంచి ప్రభుత్వం తన సైనికుల్ని భారతదేశంలోకి దిగుమతి చేయడం ద్వారా 1814 నాటి ఒడంబడికను బాహాటంగా ఉల్లంఘిస్తోంది. భారతీయులైన ఫ్రెంచిఇండియా ప్రజలమీద సైనికుల్ని ఉపయోగించదలచుకుంది.

ఈ చర్య భారత ప్రజలకు, భారతప్రభుత్వానికి ఒక సవాలు.

తక్షణమే పుదుచ్చేరి నుంచి ఫ్రెంచి సైనికుల్ని వెనక్కు పంపివేయాలని భారత ప్రభుత్వం ఫ్రెంచి ప్రభుత్వానికి జారీ వ్రాయడం స్వాగతించవలసిన విషయం. ఇందుకు ఫ్రెంచి ఇండియా ప్రజలు, భారత ప్రజలు హర్షిస్తారు. అయితే, ఫ్రెంచి పాలకుల మొండితనాన్ని నెదుర్కోడానికి కఠినచర్యలు కూడా తీసుకోకపోతే, ఇట్టి హెచ్చరికలవల్ల ప్రయోజనం ఉండదు.

ఇంతవరకు ఒకటి రెండు సందర్భాల్లో తప్ప భారత యూనియన్ పోలీసులు ఫ్రెంచి ఇండియా పోలీసుల, దుండగుల దాడుల్ని అరికట్టలేక పోయారు; నిరాయుధులైన ప్రజలకు రక్షణ ఇవ్వలేక పోయారు. కేవలం నిరసన పత్రాలతోనే భారత ప్రభుత్వం సంతృప్తి చెందింది. ఈ విధానానికి యిప్పటికైనా స్వస్తి చెప్పి, ఫ్రెంచి ఇండియా పోలీసుల్ని మన పోలీసులు సమర్థతతో ప్రతిఘటించేలా చూడాలి.

అంతేకాదు; భారత భూభాగం మీదుగా విదేశ విమానాలు సైకుల్ని తీసుకు వెళ్ళకుండా తగు జాగ్రత్తలు తీసుకోబడతాయని పార్లమెంటులో నెహ్రూ అనేకసార్లు హామీ యిచ్చినప్పటికీ, ఫ్రెంచి ప్రభుత్వం డమ్ డమ్ విమానాశ్రయం మీదుగా విమానాలలో తన సైనికుల్నీ, ఆయుధ సామగ్రినీ చేరవేస్తూంది. భారత ప్రభుత్వం ఇకనైనా ఫ్రెంచి మిలిటరీ విమానాలకు రహదారీ ఇవ్వకుండా అరికట్టాలి.

ఫ్రెంచి ఇండియా స్థావరాల్లో అధికభాగం యిదివరకే ఫ్రెంచి పాలనకుస్వస్తి చెప్పాయి; వాటిమీద భారత జాతీయ పతాకం ఎగురుతోంది; ప్రత్యామ్నాయ ప్రభుత్వాలేర్పడి పని చేస్తున్నాయి. వెన్వెంటనే ఈ విముక్తప్రదేశాలన్నిటినీ భారత ప్రభుత్వం స్వాధీనం చేసుకొని తమకు రక్షణ కల్పించవలసిందని అక్కడి ప్రజలు అభ్యర్థిస్తున్నారు. వేలాది ఫ్రెంచి ఇండియా ప్రజల ఈ అభ్యర్థనను గౌరవించి, సహాయంకోసం ఎదురుచూస్తున్న ఆ ప్రజలకు చేయూత నివ్వడం భారత ప్రభుత్వ కర్తవ్యం. లేనిచో మన సోదర భారతీయులైన ఫ్రెంచి ఇండియా ప్రజల విముక్తి ఉద్యమాన్ని సామ్రాజ్యవాద కసాయిలు రక్తపు టేరుల్లో ముంచెత్తే ప్రమాదం ఉంది. ఈ ప్రాంతాలను యుద్ధ స్థావరాలుగా వినియోగించుకోడలచిన ఫ్రెంచి సామ్రాజ్యవాదులు ఎప్పటికైనా మన దేశ స్వాతంత్ర్యానికి ముప్పు అనే విషయాన్ని గుర్తించ వలసిందిగా భారత ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.

రాష్ట్రాలలో విద్యుచ్ఛక్తి అభివృద్ధికి ప్లానింగ కమిషన్ నిర్ణయం

రు. 11 కోట్లు ప్రత్యేకింపు

కర్నూలు, జూన్ 16

రాష్ట్రాలలో విద్యుచ్ఛక్తి అభివృద్ధికి గాను ప్రణాళికలు రూపొందించేందుకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కోటిన్నర ఇక్కడ తెలుస్తూంది.

అందుబాటుకు ప్లానింగు కమిషన్ భారతదేశానికంతకు 11 కోట్ల రూపాయలు ప్రత్యేకించినట్లు కూడా తెలుస్తూంది.

ఈ సందర్భంలో ఆంధ్ర ప్రభుత్వం 1 64 కోట్లు ఖర్చుయ్యే 7 స్కీములను తయారుచేసి ప్లానింగు కమిషనుకు సమర్పించిందనీ, ఈ 7 స్కీములలో 4 విద్యుచ్ఛక్తి సరఫరాకు సంబంధించినవనీ డీకెల్ విద్యుచ్ఛక్తికి సంబంధించినవనీ తెలుస్తోంది.

జూన్ 25 న బ్రిటన్ అమెరికాల సమావేశం

వాషింగ్టన్ సంప్రతింపులు 'సమష్టిచర్య'కు దారి తీయవచ్చునని డల్లెస్ ఆశ

వాషింగ్టన్, జూన్ 15

వాషింగ్టన్‌కు సర్ విన్‌స్టన్ చర్చిల్, ఈడెన్‌లు రాబోతున్నది అత్యవసర పరిస్థితులలంటూ యేర్పడటంవల్ల కాదని అమెరికన్ విదేశాంగమంత్రి జాన్ ఫాస్టర్ డల్లెస్ ఇవ్వాళ పత్రికా ప్రతినిధులతో చెప్పాడు.

ప్రతి వారమూ జరిగే పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ డల్లెస్ ఇంకా యిలా అన్నాడు :

"చర్చిల్, ఈడెన్లు వచ్చిన తర్వాత జరిగేది మామూలు సంభాషణలు మాత్రమే. ఈ సమావేశాని కొక ఎజండా అంటూ ఏమీ వుండదు. ప్రముఖులైన వ్యక్తులు భోజనం చేసిన తర్వాత సిగరెట్లు కాల్చుకుంటూ మాటాడు కున్నట్లుగానే చర్చిల్, ఈడెన్‌లు మన అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌తో మాట్లాడతారు.

"ఇప్పుడప్పుడే నిర్ణయాలనేమీ తీసుకోవటం అంటూ జరగదు. ఈ సంభాషణల ఫలితంగా యిన్నాళ్ళనుండీ అమెరికా ప్రతిపాదించుతూ వచ్చిన ఆగ్నేయాసియా సంరక్షణ సంధినీ, సమష్టి భద్రతకీ అనుకూలమైన పరిస్థితులు ఏర్పడతాయనే నేనాశిస్తున్నాను.

"కొంతమంది విలేఖరు లడిగినట్లు ఆగ్నేయాసియాలో 'సమష్టి చర్య, యూనిటీ సంరక్షణకూటమి లాంటి సంస్థల నిర్మాణం మొదలైన వాటిని గురించి, ఈ సంభాషణలలో చర్చించవచ్చును.

వాషింగ్టన్ సంప్రదింపుల్లో ఫ్రాన్స పాల్గొను

"వాషింగ్టన్‌లో జరిగే ఈ ఆంగ్లో అమెరికన్ సంభాషణల్లో ఫ్రాన్సు పాల్గొనడానికి నా అభిప్రాయం. ఈ సమావేశం గత డిసెంబరులో జరిగిన బెర్ముడా సమావేశం లాంటి త్రిరాజ్య సమావేశంకాదు. ఇందులో ఫ్రాన్సు పాల్గొనటంలేదు కాబట్టి ఇంగ్లండు, అమెరికాలు కలిసి ఇంకేదో చేయబోతున్నాయని అనుకోవడం పొరపాటు.

జెనీవా సమావేశంపై బ్రిటిష్ అభిప్రాయం

"జెనీవా సమావేశంలో చేయగలిగిందంతా చేశామనీ, కాని ఆ ప్రయత్నాలకు తగినఫలితం కలుగలేదనీ, కాగా ఇంకా మిగిలిన దారులేమైనా వుంటే వాటిని గురించి ఆలోచించాలనీ బ్రిటిష్ ప్రభుత్వం అనుకుంటూన్నట్లే నాకు కొన్ని సూచనలు కనిపిస్తున్నాయి. నాకు కనిపించే సూచనలు నిజమే అయ్యేట్లయితే ఒక నిర్ణయమంటూ చేసికొనటం జరక్క పోయినా, కనీసం ఆయా సమస్యలమీద ఏకాభిప్రాయం కుదిరేందుకు అవకాశాలున్నాయనీ, అప్పుడు ఆయా సమస్యల్లో ప్రత్యేక సంబంధం వున్న దేశాలతో గూడా కలిసి చర్చలు కొనసాగించేందుకు వీలుంటుందని భావిస్తున్నాను.

ఇండోచైనా పరిస్థితి

"నేను జెనీవా సమావేశాన్ని గురించి మాట్లాడుతున్నప్పుడు జెనీవాలో ఇండోచైనా సమస్యపై జరిగే చర్చల్ని గురించే చెబుతున్నాను; జెనీవాలో జరిగే కొరియా సంప్రదింపుల్ని గురించి మాత్రంకాదు. ఇది ముఖ్యంగా ఫ్రెంచి వాళ్ళకీ, ఇండోచైనాలోని వియత్నాం, లావోస్, కంబోడియా రాజ్యాలకూ సంబంధించిన విషయం. కాబట్టి జెనీవా సమావేశంవల్ల ఏమైనా లాభం కలుగుతుందా లేదా అనే విషయాన్ని ఆ దేశాలే ఆలోచించుకోవాలి.

"వీలైనప్పటికీ, ఇష్టంలేనప్పుడు కొన్ని పరిస్థితులలో అమెరికా జెనీవా సమావేశం నుంచి వైదొలగవచ్చును.

శాంతి పరిరక్షణ సంఘం కావాలన్న థాయ్‌లాండ్ కోర్కె

"సాధ్యమైనంతవరకూ ఐ. రా. స. కార్యక్రమాన్ని విస్తృతం చేయాలనే మా కోరిక. కాని కొన్ని దేశాలు మొన్నమొన్నటివరకూ ఐ. రా. స. జోక్యానికి ఇష్టపడలేదు.

"థాయ్‌లాండ్ కోరిన శాంతి పరిరక్షణ సంఘాన్ని ఐ. రా. స. తన పంపాలనే అమెరికా ఉద్దేశం. కాని ఈసంఘాన్ని పంపేందుకు భద్రతాసమితి అంగీకరించాలి. ఐతే థాయ్‌లాండ్‌కోర్కె పూర్తి పరిణామ గాని, ఆకోర్కె ప్రకారం శాంతిపరిరక్షణ సంఘం కర్తవ్యాల పరిమితిగాని ఇంతవరకు నిశ్చయం కాలేదు. ఆ దీగా భద్రతాసమితిలో ఈవిషయం చర్చకు వచ్చినపుడు రష్యా తన 'వీటో' అధికారాన్ని వుపయోగించి, ఈ సంఘాన్ని పంపేందుకు వీల్లేదని అన్నా అనవచ్చును".

రష్యా తన 'వీటో'ను వుపయోగిస్తే, ఈ విషయం మళ్ళీ ఐ. రా. స. సామాన్య సమావేశంలో చర్చకు పెట్టేందుకు అమెరికా ప్రయత్నిస్తుందా అని విలేఖరులడిగిన మీదట "అవసరం వచ్చినప్పుడు ఆలోచిస్తాం" అని డల్లెస్ జవాబు చెప్పాడు.

"విభిన్న దృక్పథాలను గౌరవించ గలగాలి"

అంతర్జాతీయ కార్మిక సంస్థ సమావేశంలో సోవియట్ ప్రతినిధి ప్రసంగం

జెనీవా, జూన్ 15

"69 దేశాలకు ప్రాతినిధ్యం వహించే యీ అంతర్జాతీయ కార్మిక సంస్థలోనికి మా ప్రభుత్వం మలయ మారుతాన్ని పంపుతుంది" అని అంతర్జాతీయ కార్మికసంస్థకు హాజరైన సోవియట్ ప్రతినిధుల సలహాదారు, అరుస్తూనియన్ అన్నాడు.

1939 తర్వాత, ఈ సంస్థ సమావేశాలకు సోవియట్ ప్రతినిధులు హాజరుకావటానికి ఇదే ప్రథమం.

ప్రస్తుతం జెనీవాలో జరుగుతున్న అంతర్జాతీయ కార్మిక సంస్థ ముఖ్యోద్దేశాలను గురించి విలేఖరులు అడిగిన ప్రశ్నకు చర్చిల్ యిలా సమాధానం చెప్పాడు :

"ఈవిషయం పరిస్థితుల్లో మన విదేశాంగమంత్రి చాలా క్లిష్టమైన బాధ్యతల్ని వహించాడు. ఈ చర్చలలోకి భారత దేశాన్నీ, కొలంబోలో సమావేశమైన రాజ్యాల్ని తీసికొని వచ్చేందుకు విదేశాంగమంత్రి చాలా విజయవంతంగా కృషిచేశాడని మాత్రమే ఈ సందర్భంలో నేను చెప్పగలను."

కామన్స్ సభలో జెనీవా సమస్యపై ఈడెన్ ప్రకటన

పార్లమెంటులో చర్చిల్ సమాధానం

లండన్, జూన్ 15

రేపే మంగళవారం నాడు జెనీవా సమావేశాన్ని గురించి కామన్స్ సభలో బ్రిటిష్ విదేశాంగ మంత్రి, ఆంథొనీ ఈడెన్ ఒక ప్రకటన చేయబోతున్నారు.

కామన్స్‌సభ తిరిగి ఈమధ్యాహ్నం సమావేశం అయినప్పుడు కొన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతూ ప్రధాని చర్చిల్ ఈ విషయాన్ని వెల్లడించాడు.

"వాషింగ్టన్‌లో జరిగిన కొద్ది రోజుల పున్నత్ స్థాయి కాధికారుల సమావేశ ఫలితాలను గురించిగూడా బ్రిటన్ ఇప్పుడు ఆలోచిస్తున్నది" అని చర్చిల్ అన్నాడు.

"రామ వెళ్ళు దేశాలనుండీ, అందులోనూ ప్రత్యేకించి చైనా దేశంనుండీ సమాచారం లభించక పోయేట్టయితే వారు రైతులతో సంప్రతింపులు సాగిస్తున్నారు. బహుశా పరస్పరతలో సాగుకు కలసివచ్చే పరిస్థితులు ఎదురవుతాయేమో నని నేను ఆశిస్తున్నాను. ఇలా ఆలోచించటానికి ఆధారం వుంటుందని నేను అనుకుంటున్నాను."

అంధ్రరాష్ట్రంలో జపాను వరి సాగు

లక్ష ఎకరాలలో ప్రారంభిస్తారట

కర్నూలు, జూన్ 16

ఆంధ్రదేశంలో ఈ ఏడాది లక్ష ఎకరాలలో జపాను పద్ధతిని వరి సాగు అవుతుందని వ్యవసాయమంత్రి శ్రీ పట్టాభి తిమ్మారెడ్డిగారంటున్నారు. ఈ విషయంలో ప్రభుత్వ తీర్మానాలు త్వరగా అమలుపరుస్తామని ఆయన అన్నారు.

కంగుతిన్న కాంగ్రెస్ నాయకుల "సుభాషితాలు"

"రామిరెడ్డిగారి స్థానంలో నాగేశ్వరరావుగారిని పెట్టాం. ఇదివరకు రెడ్డిగారిని నెలిపించారు. ఈసారి రావుగారిని గెలిపించండి."

—ఈమని సభలో శ్రీ సంజీవరెడ్డి.

"మజ్జిగకువచ్చిముంతదాచుటమెందుకో? వస్త్రం గానే పెట్టండి!

♦ ♦ ♦

"కమ్యూనిస్టులు అయిదెకరాల పొలాన్ని, ఒక ఆవునూ, అందమైన భార్యనూ యిస్తామంటారు."

—పార్టీ మీటింగులో ఉపముఖ్యమంత్రి ఉపన్యాసం.

"ఆవూ అయిదెకరాలూ" రెండేళ్లనుంచీ ఆడుతున్న అబద్ధమే. దానికి "అందమైన భార్యను" తోడు చేసి గోబెల్సును తమరు తలదన్నారు. ఎన్నికల సమయంలో మరణం తథ్యమని తోచిపోతే తమకు యింతగా సంధిస్తారా?

♦ ♦ ♦

"త్రిండీ గుడ్డకంటె రోడ్లు ముఖ్యం" కాంగ్రెసు కరపత్రంలో మొదటివాక్యం.

నిజమే తిండీ గుడ్డ కరువైన వాళ్లు ఆందోళన చేస్తూంటే పోలీసు బారీలు పోయి ప్రజలపై లడబాటానికి తమకు రోడ్లే అవసరం!

♦ ♦ ♦

"గుంటూరు జిల్లాలో 105 హైస్కూళ్ళు తెలుగుదం."

ఒక ఎన్నికల సభలో శ్రీ గోపాలరెడ్డి.

"వెర హైస్కూళ్ళను సరిగా నడవకపోతే మూసి వేయిస్తున్నాం."

అదే సభలో శ్రీ మంతెన వెంకట్రాజు.

మొత్తానికి సమాధానం చెప్పినందుకు వెంకట్రాజుగారికి "ధన్యవాదాలు."

♦ ♦ ♦

"విరాళు రైతులూ చెప్పిన మాట వినక, ప్రభుత్వమూ చెప్పినమాట వినక ఏ మనుతారో ఆలోచించండి. లేదు సాక్షులే పనులవీ మీకు వున్నాయి. తెలుసా."

కల్లభొట్టారం వ్యవసాయకూలీలతో శ్రీ వెంకటరాజు.

"పేదలు గ్రామాలలో పోట్లాడుకుంటూ మాకండి. మాకే ఓటివ్వండి" అక్కడే శ్రీ బెజవాడ గోపాలరెడ్డి.

గోపాలరెడ్డిగారూ! మీరు గర్జితే మాత్రం వెంకట్రాజుకి మానవులతో మెలగటం జీతనవుతుందంటారా?

♦ ♦ ♦

"పొట్టి శ్రీరాములుగారు కండల్ని కరిగించి రక్తాన్ని, మాంసాన్ని బలియిస్తే, కాంగ్రెసు ప్రభుత్వం యిస్తే మనకు రాష్ట్రం వచ్చింది."

దుగ్గిరాల సభలో మంత్రి పట్టాభి రామారావు.

ఇంతకూ రాష్ట్రం యివ్వకుండా పొట్టి శ్రీరాములుగారిని నిలువునా చితిరచ చేసినందుకే ప్రజలు మిమ్మల్ని పూజించాలన్నమాట! అందులోనూ అప్పుడు రాష్ట్రం నిర్మాణానికీ వ్యతిరేకంగా పరితపిస్తున్న రాజాజీ పాద సేవాంకితులైయున్న మిమ్మల్ని మరింతగా పూజించాలి గూడా!

♦ ♦ ♦

"విరాళు కావలసిన ఇళ్ళస్థలాల కోసం గుండుమూరులో సభలో మంత్రి సంజీవయ్యగారు వస్తారు. వాళ్ళకి పిటీషను వ్రాసి ఇవ్వండి! పూర్తి చేస్తారు."

గుర్లగరాల పేదలకు పిలిపించి మంత్రి పట్టాభి రామారావుగారు చెప్పిన మాటలు.

మంత్రి పదవినిబట్టి తాము ప్రొద్దుతిరుగుడు పువ్వులా తిరిగారు. జమీందారుగారూ! ఈ నీతితో పేదల్ని వంచించదలస్తే పరాభవం తప్పదుసుమా!

ఆంధ్రరాష్ట్రంలో నేత్రపరీక్షలు

ఇంకా కొనసాగుతున్నవి

కర్నూలు, జూన్ 16

ఆంధ్ర విద్యార్థులకు మద్రాసు రాష్ట్రంలో వివిధపోస్టు గ్రాడ్యుయేట్ అండర్ గ్రాడ్యుయేట్ తరగతులలో సీట్లు కేటాయించబడినాయి.

జెనికాలజీ, ఆర్టిస్ట్రీక్స్ డిప్లొమా కోర్సులలో రెండుసీట్లు; స్త్రీల, శిశువుల ఆస్పత్రిలో ఎమ్. డి. కోర్సులో ఒక సీటు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో సుఖవ్యాధులశాఖలో ఒక సీటు. స్టాన్లీ మెడికల్ కాలేజీలో సంవత్సరం విడిచి సంవత్సరం ఎనాటమికల్ శాఖలో ఒక సీటు కేటాయించబడినవి.

ఇతర కోర్సుల వివరాలు : డి. ఎమ్. ఆర్. కోర్సుకు మూడు సీట్లు; డి. ఎస్. సి. ఇ. డిగ్రీ కోర్సుకు మూడుసీట్లు; బి. డి. యస్. డిగ్రీ కోర్సులో అయిదు సీట్లు; కేటాయించబడినాయి. నర్సింగ్ డిప్లొమా కోర్సులో ఆరుసీట్లు, సి.ఆర్. ఎ. కోర్సులో అయిదు సీట్లు, హోమ్ విజిటర్స్ ట్రయినింగ్ కోర్సులో పన్నెండు సీట్లు, ప్రసూతి, సంక్షేమ శాఖ ఆఫీసర్ డిప్లొమా సి. కె. యు. కోర్సులో ముగ్గురు సీట్లు, జెనికాలజీ అర్టిస్ట్రీక్స్ వర్క్ విద్యార్థులు ఒక కోర్సులలో ఆరుసీట్లు, ఎల్. ఎమ. కోర్సులో మూడుసీట్లు

ఈ సీట్లు కేటాయింపు అర్హులైన విద్యార్థులను రాష్ట్రాల మధ్య సమానంగా పంచటం సమంజసం అవుతుంది. ఇలా ఒక సంవత్సరాలు ప్రయత్నం అవుతుంది.

"తెలుగు"

పెదకాకాని ప్రాంతంలో పొగాకు రైతుల యిక్కట్లు

మహాశయా!

గుంటూరుజిల్లా పెదకాకాని ప్రాంతంలో గత రెండు సంవత్సరాల నుండి పొగాకు విడుదలగాక ఈనాడు రైతాంగం అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. పొగాకు మార్కెట్ యార్డుల రద్దు సకాలంలో జరుగనందున ఐ. యల్. టి. డి. తదితర గుత్తసంస్థలు రైతుల దగ్గరున్న సరుకును సరిగా కొనడం జరగలేదు.

ఇక నాటు పొగాకు అడిగినవారే లేరు. లోగడ రు 250/-లు వరకుకొన్న సరుకును యీ రోజున రు. 40 లేక రు. 50లకు మాత్రమే అడుగుతున్నారు. ఈ పొగాకును నిలవ వుంచితే ప్రభుత్వం పుట్టి 1కి రు. 125 లు ఎక్సయిజు డ్యూటీ విధిస్తుంది.

ఈ స్థితిలోనున్న పొగాకు రైతులకు అవసరమైన పొగాకు విడుదల ఘోరాలు యిర్వకుండా ఎక్సైజు యిన్స్పెక్టరు తన మామూళ్ళు రాబట్టుకోడానికి రైతులను అఫీసు చుట్టూతిప్పుతున్నాడు.

ప్రభుత్వము, వారి అధికార్లు కలుగజేసుకొని పెదకాకాని ప్రాంతంలో పొగాకు రైతులకుజరుగుతున్న అన్యాయాలను అరికట్టాలని కోరుతున్నాను.

వల్లూరు గంగాధరరావు
పెదకాకాని.

రాజమండ్రిరైల్వేస్టేషన్‌లో ప్రయాణీకులకు ఇబ్బంది

మహాశయా!

ఈ మధ్య 4,5 రోజుల నుండి రైళ్ళు బండ్లను వాటరు కాలమ్సు దగ్గరగా ఆపుచేయుచుండుటవల్ల ప్రయాణీకులు నానాబాధలు పడుతున్నారు.

ప్రయాణీకులు తమ సామానులను బండ్లలో విడిచిపెట్టి ఫలహారశాలకు రావటంలో నష్టపోతున్నారు కూడ. అంతేకాదు, వాటరు కాలందగ్గర బండ్లకు బ్రేకులువేయటంవల్ల ఆ ధూళి ప్రయాణీకుల బట్టలమీద, కండ్లలోపడి నానా చికాకును కలిగిస్తున్నది. బండ్లకు ఎదురుగా నుండే సాయిఖానా దొడ్లనుండివచ్చే దుర్గంధం భరింపరానిదిగా వుంటుంది.

రైళ్ళను ప్లాటుఫారానికి మధ్యగా నిలిపివేసి అన్నివిధాలా ప్రయాణీకులకు సదుపాయంగా వుంటుంది. ఈ విషయంలో రైల్వే అధికారులు తగు శ్రద్ధ తీసుకోవటం అవసరం.

ఇట్లు,
ఏ. వి. రమణయ్య,
రాజమండ్రి,

దేశంలో పరిశ్రమల అభివృద్ధి

శ్రీ బిర్లా ప్రసంగం

బొంబాయి, జూన్ 14

దేశాన్ని పారిశ్రామికంగా పూర్తిగా అభివృద్ధిపరచి ప్రజల జీవన ప్రమాణాన్ని హెచ్చించాలని భారత వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ బి. యమ. బిర్లా ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

ప్రణాళికా సంఘం నిర్దేశించినట్లుగా 27 సంవత్సరాలలోగాక 10 సంవత్సరాలలోనే నేటి ప్రజల జీవన ప్రమాణం రెట్టింపు అభివృద్ధి చెందాలన్నారు.

"ఇండియా నేడు 400 కోట్లరూపాయల విలువగల వస్తువులను విదేశాల నుండి దిగుమతి చేసుకొంటున్నది. ఇందులో 300 కోట్ల విలువగల వస్తువుల వరకూ మనదేశంలోనే తయారు చేసుకొనేందుకు అవకాశాలున్నాయి. ఇది జరగాలంటే దేశంలో పరిశ్రమల అభివృద్ధికి గల అవకాశాలను పూర్తిగా పరిశీలించాలి. అందుకు ప్రణాళికా సంఘం, భారత వాణిజ్యమండలి ఇంతకు ముందుకంటే పూనుకొన్నాయి.

"300 కోట్లరూపాయల విలువగల వస్తువులను మనదేశంలో తయారు చేయడం ఆరంభిస్తే అదనంగా మరొక 15 లక్షల మందికి పని కలుగుతుంది. ఈ 15 లక్షల మంది కొనుగోలుశక్తి పెరుగుతుంది గాబట్టి మరింత మందికి పనులు దొరుకుతాయి."

వియత్నాం ముఖ్యమంత్రి రాజీనామా

ఇండోచైనాలో క్లిష్టపరిస్థితి

సైగాన్, జూన్ 15

వియత్నాం ముఖ్యమంత్రి, బూలాక్ తన పదవికి రాజీనామా యివ్వ నిశ్చయించుకున్నాడని అధికార పూర్వకంగా తెలుసు వస్తోంది. ఈరాజీనామా గురువారం నాడు ప్రకటింపబడుతుందని గూడా తెలుస్తోంది.

ఇతని రాజీనామావల్ల, ఇండోచైనా చరిత్రలోనే క్లిష్టమైన పరిస్థితి లేర్పడిన యీ సమయంలో, ఇండోచైనాలోని ఒక వైపెద్దరాజ్యంలో ప్రభుత్వం అనేదే లేకుండా పోయే పరిస్థితి ఏర్పడుతుంది.

బూలాక్ రాజీనామాను అంగీకరించి, అతని స్థానంలో న్గో-దీన్-డియెం అనే ఆయనను, బావ్ దాయ్ నియమించుతాడని అధికారపూర్వకంగా తెలుస్తోంది. ఈ పెద్దమనిషి వియత్నాం జాతీయులఆక్రమిత ప్రాంతంగా వున్నప్పుడు మంత్రిగా పనిచేశాడట. గత రెండు సంవత్సరాలనుండీ ఫ్రాన్సులోనే వుంటున్నాడట. ఇతడు అమెరికన్లకు గూడా చాలా గట్టి మిత్రుడట.

నెల్లూరు జిల్లాలో వేరుశెనగ సాగు

ప్రోత్సాహకరంగా ఉందని మంత్రి తిమ్మారెడ్డిగారి ప్రకటన

కర్నూలు, జూన్ 16

నెల్లూరుజిల్లాలో నీటిపారుదల వసతి లేనిచోట్ల వేరుశెనగసాగు ప్రోత్సాహకరంగా ఉందని శేషు వ్యవసాయ మంత్రి తిమ్మారెడ్డిగారు ప్రకటించారు.

ధాన్యం సాగుమాదిరిగా వేరుశెనగ సాగుకు ఎక్కువ నీటి సౌకర్యం అక్కర్లేదు దాళ్వా పంటకు కావలసినన్నీరు వస్తుకాని ప్రదేశాల్లో వేరుశెనగ పంట పండించడం లాభదాయకమని రైతులు గుర్తిస్తున్నారు. ఎత్తిపోతలల్లో కొద్ది పాటి నీరు వస్తుకనిపిస్తుంటే వేరుశెనగ ఇప్పటికంటే అధికంగా పండుతుందని తిమ్మారెడ్డిగారువివరించారు. ధాన్యంసాగయ్యే భూమికంటె ఎక్కువ భూమి వేరుశెనగ సాగుకు ఉపయోగింప బడగలదని ఆశాభావం వెల్లడించారు.

అయితే ఈమధ్య తాను నెల్లూరు జిల్లాలో పర్యటించినప్పుడు వేరుశెనగ పంటకు నష్టపడిపోయినట్లు అంచేతి రైతులకు ఆశాభంగం కలిగినట్లు తిమ్మారెడ్డిగారు పేర్కొన్నారు.

బ్రహ్మచారి ఉద్యోగులకు హాస్టల్ వసతి

కర్నూలు, జూన్ 16

ఆంధ్ర ప్రభుత్వం క్రింద పనిచేసే బ్రహ్మచారి ఉద్యోగులకు హాస్టల్ సౌకర్యం కలిగించేందుకు ప్రభుత్వం ఆలోచిస్తూంది. ఇందులో 50 మంది ఉద్యోగులకు వసతి కల్పించబడుతుంది. రు 1 లక్ష 50 వేల ప్రభుత్వానికి ఖర్చు అవుతుంది.

[illegible] లక్షలకు యిండ్లు కట్టించేందుకు ప్రభుత్వం యిచ్చినవరకు కేటాయించి స్థానిక అధికారులకు ప్రభుత్వం [illegible] కేటాయించింది.

శిస్తుకు 16 రెట్లు చెల్లిస్తే పట్టాలు ఇస్తామని ప్రభుత్వాలహా!

భూస్వాములు కాజేసిన బంజర్లను పేదలకు ఉచితంగా ఇవ్వాలని పాఖాలతాలూకా రైతు మహాసభ డిమాండు

పాఖాల, జూన్ 14

భూస్వాములకు ఒకవైపు ప్రభుత్వం ఉచితంగా బంజర్లనిస్తూ మరోవైపు శిస్తుకు 16 రెట్లు చెల్లిస్తేనే పేదలకు పట్టాలిస్తామని చెప్తున్న ప్రభుత్వచర్యను గర్హిస్తూ లావునీ భూములను భూస్వాములనుంచి ప్రభుత్వం స్వాధీనపరచుకొని పేదలకు ఉచితంగా యివ్వాలని ఈ నెల 6వ తేదీన మేడపల్లి గ్రామంలో జరిగిన పాఖాల తాలూకా రైతుమహాసభ తీర్మానించింది.

వరంగలు జిల్లా పాఖాల తాలూకా రైతుమహాసభ మేడపల్లి గ్రామంలో ఈ నెల 6 వ తేదీన జరిగింది. తాలూకా నలుమూలల నుండి ప్రతినిధులు హాజరయ్యారు. వరంగలు జిల్లా రైతు నాయకులు శ్రీ కొండపల్లి గోపాలరావు, యస్. వి. కె. ప్రసాదుగారలు కూడ సమావేశానికి హాజరయారు.

గత సంవత్సరం ఉద్యమాన్ని సమీక్షిస్తూ, కార్యదర్శి ప్రతినిధులకు రిపోర్టు నందజేశారు.

తీర్మానాలు

కడపటి 12 తీర్మానాలు ప్రవేశపెట్టబడి ఏకగ్రీవంగా ఆమోదింపబడినాయి. అందులో జాగీర్ల రద్దుచట్టం అమలులోకి వచ్చి 6 సంవత్సరాలయినా కాయిరెడ్డిపల్లి, పానగోడు మొదలగు జాగీరు గ్రామాల్లోని సాగుదార్లకు ప్రభుత్వం ఇంతవరకు పట్టాహక్కు కల్పించలేదు. అదేవిధంగా బిల్ మక్తాగా సేద్యం చేస్తున్నవారికికూడా నేటివరకు పిత్రు హక్కు ఇవ్వలేదు. జాగీర్ల రద్దు చట్టంలోని కొద్దిపాటి హక్కులన్నీ సహితం అమలుపరచ నిరాకరిస్తున్న ప్రభుత్వచర్యను ఖండిస్తూ ప్రభుత్వం వెంటనే వీటిని అమలు పరచేందుకు పూనుకోవాలని తీర్మానించింది.

పాఖాల తాలూకాలో నిరుపయోగంగావున్న కందలాది ఎకరాల తాలావుని భూములకోసం పేదలు ఎన్నో మహజర్లు పైఅధికారులకు పంపుకున్నా ఫలితం శూన్యమయింది. ఈ బంజర్లను పేదలకే ఇస్తామని ప్రభుత్వం ఒకవైపు పదేపదే చెప్తుతున్న ఆచరణలో స్థానిక భూస్వాములకు దమ్మిడీ ప్రతిఫలం లేకుండా కట్టబెడుతున్నది. మరోవైపు అనాదినుంచి సేద్యంచేస్తున్నవారికి పట్టా హక్కులివ్వాలంటే శిస్తుకు 16 రెట్లు డబ్బు చెల్లించాలని షరతులను నిర్బంధించుతున్నది. ఏదో విధంగా పేద రైతాంగాన్ని బంజర్లనుండి వేద ఖాళీ చేసి వీటినికూడా భూస్వాములకు కట్టబెట్ట జూస్తున్న ప్రభుత్వ వైఖరికి యీ సమావేశం తన తీవ్ర అసమ్మతిని వెల్లడిస్తూ భూస్వాములనుంచి బంజర్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు ఉచితంగా పట్టాలివ్వాలని డిమాండు చేసింది.

కోయలకు సంబంధించి చేసిన మరో తీర్మానంలో విప్పపువ్వు, విప్పకాయల మీద వేయబడిన పన్నును రద్దుచేయాలని, పుల్లరి మాఫీ యివ్వాలని, కాలిపోయిన ఇండ్లకు ఉచితంగా కలప ఇప్పించాలని, అటవీశాఖ ఉద్యోగుల దౌర్జన్యాలను అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరింది.

ప్రజలనుండి డిపాజిట్లు కోరకుండా ప్రభుత్వ ఖర్చుతోనే సర్వంకేటలో హైస్కూలు నిర్మించాలనీ, 7-8 కేల ఎకరాల్ గా రంటీ సాగుకుతోడ్పడేపథకాలచేపట్టి సాదువారికట్టను వెంటనే నిర్మించాలని పాఖాల చెరువుక్రింద కాలువలను మరమ్మతు చేయాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ వివిధ తీర్మానాలు జేసింది.

కమిటీ ఎన్నిక

అధ్యక్షులు శ్రీ అరికపల్లి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు శ్రీ ... పల్లయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ కంసాల వీరన్నగుప్త, సహాయ కార్యదర్శులు శ్రీ ఆర్. రామిరెడ్డి, ఓంకార్, కోశాధ్యక్షులు వి. రంగారెడ్డిగారలను ఎన్నుకున్నారు. 41 మంది తాలూకా సాధారణ సంఘాన్ని, 60 మందితో జిల్లామహాసభకు ప్రతినిధులను కూడా ఎన్నుకున్నారు.

బహిరంగ సభ

రాత్రి జరిగిన బహిరంగసభకు శ్రీ అరికపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

వరంగలు జిల్లా రైతు నాయకులు శ్రీ యస్. వి. కె. ప్రసాదు, కొండపల్లి గోపాలరావుగారలు ఉపన్యసించారు.

పెనాల్టీల రద్దుకు రాయబారుల డిమాండు

విచారణ జరిపేవరకు స్టే ఆర్డరు ఇవ్వబడుతుందని వరంగలు కలెక్టరు హామీ

వరంగలు, జూన్ 13

వరంగలుజిల్లాలోని లావుని భూములపై విధించిన పెనాల్టీలు అక్రమమనీ వీటిని రద్దుచేయాలనీ, ఈనెల 2 వ వారంలో రాయబారవర్గం ఒకటి వరంగలు కలెక్టరును కలుసుకొనినారింది. రాయబారవర్గంలో వరంగలు జిల్లా రైతుసంఘం హోదాలో కార్యదర్శి శ్రీ యస్. వి. కె. ప్రసాదు, శ్రీ కాసం నారాయణ (జనగామ), వరంగలు పట్టణ కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ టి. లక్ష్మీనరసింహారావు, శ్రీ పి. రామనర్సయ్యగారలు వున్నారు.

పెనాల్టీల విషయమై విచారణే వరకు రైతులద్వారా దరఖాస్తులు ఇప్పిస్తే వాటిపై స్టే ఆర్డరు ఇస్తానని రాయబారవర్గానికి కలెక్టరు వాగ్దానం జేశారు.

తాలూకా రైతుసంఘం ఈక్రింది డిమాండులతో కూడిన దరఖాస్తులు సేకరించి వరంగలుజిల్లా కలెక్టరుకుపంపాలని శ్రీ రామనర్సయ్యగారు వ్రాస్తున్నారు.

—పీకం, లావుని భూములపై పట్టాహక్కు

— పెనాల్టీలు వాటిరద్దు

—పెనాల్టీలు రద్దుచేసేవరకు స్టే ఆర్డరు.

మాజీ కల్లుగీత పనివారి సత్యాగ్రహం

జూన్ 22 నుండి జరుగుతుందని శ్రీ లచ్చన్నగారి ప్రకటన

విజయవాడ, జూన్ 16

జూన్ 22 నుండి మాజీ కల్లుగీత పనివారల సత్యాగ్రహం వ్యాప్తికంగా ఉధృతం చేయబడుతుందనీ, ఈసారి సత్యాగ్రహులు కోర్టులముందు కూడ పికెటు చేయగలరనీ కృష్ణా లాక్ పార్టీ నాయకుడు లచ్చన్నగారు నిన్న ఇక్కడ పత్రికల వారితో ప్రసంగించుతూ తెలియజేశారు. కల్లుగీసే సమయంలో అరెస్టు చేయబడక పోయిన పక్షంలో సత్యాగ్రహులు కల్లును అమ్మలేరనికూడ లచ్చన్నగారు తెలియజేశారు.

రామమూర్తి కమిటీ సిఫారస్సులను అమలు జరపకుండా జాప్యం చేయడానికి ఆంధ్ర ప్రభుత్వానికి నైతికంగానూ, రాజకీయంగానూ, రాజ్యాంగపరంగానూ హక్కులేదని లచ్చన్నగారు అన్నారు.

కానసభాన్నిగూలుకు ఈవిధంగా ప్రభుత్వం ధిక్కరించడం ప్రపంచంలో ఎక్కడా జరగడంలేదని, ఆంధ్ర ప్రభుత్వానికి ఆదర్శాలలో అంతగా నమ్మకముంటే రాజీనామా యిచ్చి తిరిగి ఎన్నికలకు నిలబడాలి, లేదా రామమూర్తి కమిటీ సిఫారసులను అమలు జరపాలని లచ్చన్నగారు కోరారు.

బందరు తాలూకా యువజన మహాసభ

పెడన, జూన్ 14

బందరు తాలూకా యువజన మహాసభ పెడనలో శ్రీ నాగేశ్వరరావుగారధ్యక్షతన యిటీలల జరిగింది. 18 గ్రామాలనుండి 45 మంది ప్రతినిధులు సమావేశానికి హాజరయారు. విశాలాంధ్ర నిర్మాణమే యేర్పరచాలని సమావేశం వారొక తీర్మానం చేశారు. పాక్-అమెరికా సంధిని నిరసిస్తూ మరొక తీర్మానం ఆమోదింపబడింది. పెడనలో పిల్లిఫోను పాఠశాలలు ఏర్పరచాలని సమావేశంలో కోరబడింది. నూతన సంవత్సరమునకు కార్యనిర్వాహకవర్గ ఎన్నికలు జరిగాక, రాత్రి బహిరంగసభ ఏర్పాటుచేశారు. 600 మంది బహిరంగసభకు విచ్చేశారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై శ్రీ కొండపల్లి సీతారామయ్యగారు ఉపన్యసించారు. తదుపరి "పెత్తందారు" నాటకాన్ని కప్పలదొడ్డి యువకులు ప్రదర్శించారు.

ఖమ్మం, మధిరతాలూకాల్లో 70 పోలీసుకేసుల కొట్టివేత

కొత్తకేసులు బనాయించు యత్నించడం సిగ్గుచేటని కమ్యూనిస్టునాయకుని ఖండన

ఖమ్మం, జూన్ 13

"ఖమ్మంజిల్లాలో పోలీసులచే పెట్టబడ్డ 70 కేసులు నిరాధారాలని ఒకవైపు కోర్టులు తీర్పు యిచ్చి కొట్టివేస్తే మరోవైపు చుండూరు నరసింహారావు, కొణిదెన శేషారామయ్యగారలపై దొంగ కేసులు బనాయించడానికి పోలీసులు వెంపరాడటం సిగ్గుచేటు" అని ఈ నెల 5 వ తేదీన, పాలవంచ తాలూకా అబ్బుగూడెం జాత్యాకేసు కొట్టివేయబడ్డ సందర్భంలో పాలవంచ తాలూకా దమ్మపేట, మధిర తాలూకా నేలకొండపల్లి ప్రజలు 7 వ తేదీన ఏర్పాటుచేసిన సన్మాన సభల్లో ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పల్లపల ప్రసాదు ఉపన్యసించారు.

శ్రీ ప్రసాదు ఇంకా యిలా అన్నారు: తెలంగాణా గ్రామాల్లో అశాంతి రేపుతున్న భూస్వామ్య, గూండా శక్తులకు పోలీసులు, ప్రభుత్వం మద్దతు ఇస్తూ ఈ అశాంతికి కమ్యూనిస్టులే కారకులని చెప్పి, నానాటికి బలపడుతున్న ప్రజా ఉద్యమాన్ని అణచాలని కోస్తాంధ్ర ప్రాంతం నేలలోనే ఖమ్మం, మధిర తాలూకాలకు చెందిన 20 మంది కార్మిక కార్యకర్తలను అరెస్టు జేసింది అని అన్నారు.

ఇక్కడ పోలీసుల నిర్బంధవిధానం [illegible] భూస్వామ్య బానిసత్వం [illegible] బహిరంగసభలో తాలూకా కార్యదర్శి శ్రీ పి. సీతారామయ్యగారు ఉపన్యసించారు. [illegible] ప్రజలు [illegible] పోకుండా పాల్గొనగలరు.

దమ్మపేటలో శ్రీ రేగళ్ళ చెన్నారెడ్డి, వేంసూరులో శ్రీ మోరంపూడి సూర్యనారాయణగారలు బహిరంగ సభలకు అధ్యక్షత వహించారు.

ఖమ్మంలో కాలేజీ నిర్మించాలనీ, ప్రజా నాయకులను వెంటనే విడుదల జేయాలని కోరుతూ పథకాలు తీర్మానాలు జేయబడ్డవి.

జిల్లాదళంవారిచే బుర్రకథలు చెప్పబడ్డాయి. బహిరంగ సభలకు 4 వేల మంది ప్రజలు పాల్గొన్నారు.

పూనుకోట తాలూకా పంచాయితీ మహాసభ వాయిదా

డోర్నకల్, జూన్ 9

పూనుకోట తాలూకా పంచాయితీల మహాసభ ఈ నెల 27 వ తేదీ వాయిదా వేయబడ్డది.

20 వ తేదీలోగానే మహాసభలో ప్రవేశపెట్టవలసిన తీర్మానాలను పంపవలసిందిగా అన్ని గ్రామ పంచాయతులను కోరుతూ డోర్నకలు పంచాయితీ కమిటీ కార్యదర్శిగారు వ్రాస్తున్నారు

పూనుకోట

పూనుకోటతాలూకా పల్లెగ్రామ రక్షణసంఘం సంఘం ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో తాలూకా కార్యదర్శి శ్రీ పి. సీతారామయ్యగారు ఉపన్యసించారు. పూనుకోటనగరంవారిచే కట్టబడిన బుర్రకథ చెప్పబడింది. సభకు వేయిమంది ప్రజలు వచ్చారు.

పాగుకు నీరు రాకుండాభూస్వామి ఆటంకాలు

అధికారులు సిద్ధపడుతోరైతులపై నిర్బంధాలు, అరెస్టులు

ఏలూరు, జూన్ 15

పశ్చిమ గోదావరిజిల్లా పెద్ద భూస్వాములలో గారపాటి చిన కనకయ్య ఒకరు. కాలువలకు నీరు రాగానే దిగువన, ఎగువన వున్న నారు మళ్ళకు సైతం లెక్క చేయకుండా కాలువ నీటిని సరాసరి తన భూములలోకి బాగు చేయడం ఈ భూస్వాముకి పరిపాటి. ఈయన చర్యలను సమర్థించడానికి నిగామానులు, రౌడీలు కాకలసినంత మంది వున్నారు. అంతే కాదు అధికారుల ప్రాబల్యం కూడా వుంది.

నిన్నరాత్రి నాయుడుగూడెంవద్ద ఒక రైతు తన భూమి రెడుపుటకొరకు కాలువకు అడ్డేసేసి నీరు బాయుచేశాడు. చినకనకయ్య నిగామాను అక్కినేని వెంకట్రామయ్య అనే అతను సుర్రికొంద రని తీసుకొనివెళ్ళి కాలువఅడ్డే తీసివేయడానికి ప్రయత్నించాడు. కాని ఆ రైతు అడ్డే తీయనివ్వలేదు.

అది పునర్నిర్మించుకొని పెదపాడు, నాయుడుగూడెం గ్రామాలలోని చిన కనకయ్య వ్యతిరేకులందరు కలసి నిగామాను అక్కినేని వెంకట్రామయ్యను కొట్టినట్లుగా చిన కనకయ్య పోలీసు అధికారులను లోబరచుకొని కొంతమందిపై రిపోర్టు ఇవ్వడం జరిగింది. దానిని సాకుగా తీసుకొని ఇప్పటి వరకు శ్రీ కట్నేని కృష్ణమూర్తి, శ్రీ కట్నేని సదానందం, శ్రీ నందిం వెంకయ్యగార్లను మరొకరిని అరెస్టుచేసారు. అందులో ఒకరిని కలెక్టరు బంగ్లాకు తీసుకొనిపోయి బూటుకాళ్ళతోతన్ని కొట్టి అతని దగ్గరనుండి స్టేటుమెంటు తీసుకున్నట్టు కూడా తెలుస్తోంది.

నాయుడుగూడెం 2 మైళ్లు దూరంలో చినకనకయ్య భార్య తాలూకా భూమి వున్నది. పైన వున్న రైతుల భూములు తడపనియకుండా ప్రతి సంవత్సరం ఈయన ఆధ్వర్యంగా సరాసరి తమభూమి తడుపుకుంటాడు. దిగువ అమమళ్ళకుకూడా నీరు సరిగా పోనివ్వడు.

డి. యస్. పి. మరి కొంతమంది పోలీసు అధికారులు తనకు అండగా వున్నారని చెప్పుకుంటూ యీనాడు చినకనకయ్య తనకున్న తుపాకితో చేలవెంట తిరుగుతున్నాడు.

పరిస్థితులు ఈ విధంగా జ్ఞానసాగిస్తే తమ భూములు సకాలంలో సాగు కావని పెదపాడు, నాయుడుగూడెం రైతాంగం ఆందోళన చెందుతున్నారు. పైఅధికార్లు కలుగజేసుకొని తమకు రక్షణ కలుగజేయాలని కోరుతూ వి.జి; డి. వి. జి; డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగార్లకు రైతులు మహజర్లు పంపుకుంటున్నారు.

సహకారోద్యమ స్వర్ణోత్సవాలు

రాజమండ్రిలో

రాజమండ్రి, జూన్ 15

రాజమండ్రిలో ఈ నెల 18 వ తేదీ ఉదయం సహకార ఉద్యమ స్వర్ణోత్సవ సంబంధంగా 200 మందితో ఈ రోజు జరిగింది. సాయంత్రం స్థానిక కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఆవరణలో జరిగిన బహిరంగసభకు శ్రీ నీరుకొండ రామారావుగారు అధ్యక్షతవహించారు. శ్రీయుతులు నరసింహదేవర సత్యనారాయణ, అప్పసరాల రామారావుగార్లు సభలో ప్రసంగించారు. 14 వ తేదీన జరిగిన బహిరంగసభకు పార్లమెంటు సభ్యులు శ్రీ పైడా వెంకటనారాయణగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి, దామెర్ల వెంకట్రావుగార్లు సహకారోద్యమాన్ని గురించి ప్రసంగించారు. క్రితం రాత్రి 'నవజీవనం' అనుపహకార సంఘ నాటికను ప్రదర్శించిన అనకాపల్లి సభ్యులకు వెండికప్పు, బుర్రకథ చెప్పిన శ్రీంగారపు వరహాలకు పండితపతకం బహూకరించ బడ్డాయి. సహకారోద్యమ స్వర్ణోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ఈ సంఘాలలో పనిచేసే వారికి ఒక నెల బోనసు ఇవ్వాలని శ్రీ పి. యస్. గురవారెడ్డిగారు కోరారు.

బళ్ళారి పూర్ణకొలమందిరం నాలు ఈ నెల 12 వ తేదీన జి. యస్. నివాసలో సమావేశము, ఫిల్మ్ నాట్య సంఘంవారి ఆధ్వర్యాన నడుపబడే నాటక పోటీలలో 'నాయకి' అనే కన్నడ నాటకాన్ని ప్రదర్శించాలని నిశ్చయించారు. శ్రీ యం. జి. వెంకటేశయ్యగారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

జాగాకు కార్మికులకు ప్రావిడెంటు ఫండు, గ్రాట్యూయిటీ సౌకర్యాలు

అనపర్తి ఐ. ఎల్. టి. డి. కార్మికసంఘ మహాసభ తీర్మానం

రాజమండ్రి, జూన్ 15

అనపర్తి యూనైటెడ్ ఐ. యల్. టి. డి. వర్కర్సు యూనియన్ తృతీయ వార్షిక మహాసభ జూన్ 10 వ తేదీ అనపర్తి వర్కర్సు యూనియన్ ఆఫీసు ఆవరణలో జరిగింది. సభకు శాసన సభ్యులు శ్రీ సి. ప్రభాకర చౌదరిగారు అధ్యక్షతవహించారు.

కార్యదర్శి శ్రీ యం. థామస్‌గారు గత రెండు సంవత్సరాలనుండి కార్మిక సంఘం కార్మికుల పెడుతున్న వివిధ సమస్యలను ఏ రీతిగా పరిష్కరించగలిగినదో వివరించారు.

ఇటీవల కలకలు మంజూరుచేయుట, ఫ్యాక్టరీలో పనివారలకు వలయు సదుపాయములు విషయంలో కంపెనీ లేబరు ఆఫీసరు ద్వారా పరిష్కరించబడినదని పేర్కొన్నారు.

అధ్యక్షులు కార్యదర్శి ప్రవేశపెట్టిన కార్యకలాపాల రిపోర్టు, 1953-54 ఆడిట్ ఎకౌంట్లు, ఆర్థిక రిపోర్టు ప్రవేశపెట్టగా సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

కార్యదర్శి శ్రీ థామస్ గారు ప్రవేశపెట్టిన యీ క్రింది నిబంధనావళి సవరణలు కూడ ఆమోదింపబడినవి.

1. యూనియన్ అనపర్తిఫ్యాక్టరీలో పని చేయు కార్మికులకే గాక, ఉభయ గోదావరి జిల్లాలలోవున్న అన్ని ఐ. యల్. టి. డి. డిపోలలో పని చేయు పనివారలకూ 15 సంవత్సరములు తక్కువ కాకుండా ఏ పని వాడయి నా సంఘముయొక్క సామాన్య సభ్యుడగుటకు అర్హత ఉంది. (2) సంఘ సభ్యత్వము నెలసరి 0-2-0 అనిగాక సంవత్సరమునకు ఒకరూపాయ సభ్యత్వ రుసుము వసూలు చేయాలి. (3) ఉభయ గోదావరిజిల్లాలకు చెందిన కార్మికులకై యూనియన్ పనిచేయు కలసి యున్నదిగాన, 55 మంది సభ్యులకు ఒక్కరు చొప్పున ఎన్నుకొనబడిన కేంద్రకార్యవర్గ సభ్యులనుండి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ నొకదానిని ఏర్పరచాలి. ప్రతి డిపో కార్మికులు బ్రాంచి కమిటీలను ఎన్నుకొనాలి.

అధ్యక్షులు శ్రీ సి. ప్రభాకర చౌదరిగారు అన్ని డిపోలలో పని చేయు కార్మికులలో ఐకమత్యంయొక్క అవసరంగురించి ఉద్బోధించారు. కార్మికులు తమ హక్కులను గురించే కాక పొగాకు కంపెనీలపై ఆధారపడి యున్న పొగాకుపండించే రైతాంగ సమస్యలనైన, వారికి న్యాయమైన రేటు గిట్టే సమస్యనైన కృషిచేయాలని తెలియజేశారు. జిల్లా కార్మిక నాయకులు శ్రీ జి. యస్. బాలాజీదాసుగారు ఉపన్యసిస్తూ వేలాదిగా పనిచేయు సీజనల్ కార్మికులు 15 సంవత్సరాలపైగా ఫ్యాక్టరీపై ఆధారపడి యున్నా, వారిని తాత్కాలిక కార్మికుల పేరుతో ప్రావిడెంటు ఫండు, గ్రాట్యుటీలాంటి సౌకర్యాలు లేక, పనిగ్యారంటీ లేక ఉన్నారని, ప్రభుత్వం రాష్ట్రంలో వివిధ కంపెనీలలో పనిచేయు యీ కార్మికుల స్థితిగతులను పరిశీలించి రక్షణ కల్పించాలని తెలియజేశారు.

యీ క్రింది కనీసకోర్కెల ప్రణాళికను ఏకగ్రీవముగా వార్షిక సభలో ఆమోదించారు.

గత 5 సంవత్సరాల నుండి సంఘము అసంఖ్యాకులైన కార్మికులకు ప్రాతినిధ్యం వహించి పనిచేస్తుంది - మేనేజిమెంటు - కార్మికుల మధ్య సామరస్య పూర్వకంగా సమస్యల పరిష్కార మగుటకు, యిటీవల కేంద్ర ప్రభుత్వము సవరించిన పారిశ్రామిక సంబంధాల బిల్లు నవరించి ఫ్యాక్టరీ మేనేజ్‌మెంటు కార్మిక సంఘాన్ని గుర్తించాలి. (2) సంవత్సరము పొడుగునా పనిచేయు వారిని మెస్ మెయి. వారిని పర్మనెంటు చేయాలి. (3) కాంట్రాక్టు పద్ధతి రద్దు చేయాలి. (4) సీజనల్ పనివారలకు ప్రావిడెంటు స్కీమును వర్తింప జేయాలి. (5) సిక్కులీవు, క్యాజువల్ లీవులు పొందుటలో ఏర్పడే చిక్కులను తొలగించాలి. (6) 55 సం॥ దాటిన తర్వాత తొలగించే పనివారలను వైద్యపరీక్ష చేయించి సామర్థ్యమునుబట్టి సర్వీసు పొడిగించాలి. (7) అజాగ్రత్తవలన సంభవించిన పనిలో చేరలేని పనివారలకు డాక్టరు సర్టిఫికెటులబట్టి, వారిని పనిలో చేర్చుకోవాలి. (8) పనిపోయిన పనివారలు స్థానే వారి వారసులకు పనియివ్వాలి. (9) శాశ్వత పనివారలకు గ్రాట్యుటీ నిర్ణయించాలి. (10) అశ్వారావుపేట సంఘాలు పొగాకు ఫ్యాక్టరీ డిపోలలో పనిచేస్తున్నారు కావున తమ తీర్మానాలు [illegible] అంటూ, హైడ్రోజను బాంబును నిషేధించాలని ఒక ప్రత్యేక తీర్మానం చేయబడింది.

కౌలుదార్ల రక్షణ చట్టం

వెంటనే తీసుకురావాలని మునగపాకసభ తీర్మానం

మునగపాక, జూన్ 14

కౌలుదార్ల రక్షణచట్టం వెంటనే తీసుకురావాలని, ఈ గ్రామంగా కౌలుదార్లను భూములనుండి తొలగించకుండ అర్థికాన్ను ప్రకటించాలని ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరుతూ నిన్న రాత్రి ఇచ్చట జరిగిన బహిరంగసభలో తీర్మానించబడింది. జిల్లా కమ్యూనిస్టు నాయకులు వైదాడ లచ్చన్నగారు సభకు అధ్యక్షత వహించారు.

విశాఖజిల్లా కమ్యూనిస్టు కమిటీ విస్తృత సమావేశ సందర్భంలో ఈసభ జరిగింది.

జిల్లాకమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. విజయకుమార్‌గారు సభలో ప్రసంగించారు.

అధికోత్పత్తులు వేయకూడదని, బంజరు భూములను దీనదళితులకు పంచాలని కోరుతూ సభలో మరో రెండు తీర్మానాలు చేయబడ్డాయి.

ఆటం, హైడ్రోజను బాంబులను నిషేధించాలని ఒక ప్రత్యేక తీర్మానం చేయబడింది.

ఏలూరు 'హిందీనికేతన్' వార్షికోత్సవాలు

ఏలూరు, జూన్ 15

ఏలూరు 'హిందీనికేతన్' చతుర్థ వార్షికోత్సవాలు ఈ నెల 10, 11 తేదీలలో జరిగాయి.

ఏలూరు మాజీ వైస్మాక్ శ్రీ శిల్లా బ్రహ్మయ్యగారు జెండా ప్రతిష్ఠాపన చేశారు. శ్రీ ముక్కపాటి కృష్ణమూర్తిగారు చిత్రి ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన బహిరంగసభలో డాక్టరు శ్రీపాద గోపాలకృష్ణమూర్తి, శ్రీ కట్రి బాలభూషణం, శ్రీ దామెర్ల వెంకట్రావుగార్లు ఆంధ్ర సారస్వతాన్ని గురించి ఉపన్యసించారు. తరువాతి చిత్రికారులు శ్రీ ముక్కపాటి కృష్ణమూర్తి, శ్రీ రామన్ మూర్తిగార్లకు సన్మానం జరిగింది.

రెండోరోజు కార్యక్రమం హిందీ సాహిత్యోత్సవం, వక్తృత్వ న్యాయవాద పోటీలు, బహిరంగసభ, సీతాగానం, చిత్రి పేపాలు, నాటికా ప్రదర్శనాలతో ముగిసింది. సాహిత్య మండలి ఆవరణలో జరిగిన బహిరంగసభకు శ్రీ ఉన్నవ రాజగోపాల కృష్ణయ్యగారు అధ్యక్షత వహించారు. శ్రీ ఎల్లాప్రగడ సూర్యనారాయణ ప్రసాదు బి. యల్. యస్. కాలేజీ వ్యవస్థాపకులు, బహుమతి అందజేసి పాల్గొన్నారు. శ్రీ పంచాగ్ర కృష్ణమాచార్యులు, బహుమతి అందజేసి పాల్గొన్నారు ప్రసంగించిన తెలుగులో బహుమతి ప్రదానోత్సవం జరిగింది.

రేడియో

విజయవాడ : (257.2 మీటర్లలో) ఉదయము:
6-55 స్వాగతము;
7-0 (తె. వా);
7-15 ఉదయగానము;
8-0 (ఆం. వా);
1-0 చిత్రగీతి వలె;
1-30 గీతి:
1-40 (సం. వా);
1-50 (తె. వా);
4-0 పనిగాడాడి;
5-30 సంధ్యాగానం;
6-0 ఉభయభాషలలోపరి;
6-15 ప్రాంతీయవార్తలు
6 30 గ్రామసీమ;
7-0 (తె. వా);
7-15 గ్రామసీమ;
7-30 కిల్బలు;
8-30 కమంతలా -
ఆనందరావు;
9-0 (ఆం. వా);
9-15 కుటుంబకార్యప్రస్తారం
9-30 అఖిల భారత -
సంగీత కార్యక్రమము;
11-0 సమాప్తి.

మద్రాస్(బి) : (410.3 మీటర్లలో) ఉదయము:
6-55 స్వాగతము;
7-0 (తె. వా);
7-15 ఉదయగానము;
7-30 బాలానందం;
8-0 (ఆం. వా);
1-0 గీతమాలిక;
1-30 (ఆం. వా);
1-40 గీతమాలిక;
1-50 (తె. వా);
2-0 వీణ;
6-15 ప్రాంతీయవార్తలు
6-25 లలితగీతము;
6-30 గ్రామసీమ;
7-0 (తె. వా);
7-15 గ్రామసీమ;
7-30 పుస్తక సమీక్ష;
9-30 అఖిల భారత -
సంగీత కార్యక్రమ;
11-0 సమాప్తి.

హైదరాబాద్ : (411.0 మీటర్లలో) ఉదయము:
6-55 సుప్రభాత;
7-0 (తె. వా);
8-0 (ఆం. వా);
8-15 (సం. వా);
12-30 జన, సంగీత;
12-50 (ఆం. వా);
1-30 వాద్యసంగీతం;
1-50 (తె. వా);
5-30 గీతావళి;
5-45 భజనగోష్ఠి;
6-0 కు. కార్యక్రమం;
6-30 సంధ్యాగానం;
6-40 స్థానిక ప్రకటనలు;
6-45 గ్రామసీమ;
7-0 (తె. వా);
7-15 గ్రామసీమ;
7-45 (ఉ. వా);
8-15 భజన;
9-0 (ఆం. వా);
9-15 (ఉ. వా);
9-30 అఖిల భారత -
సంగీత కార్యక్రమం;
11-0 సమాప్తి.

సంక్షిప్తవార్తలు

తాడేశ్వరం

రామచంద్రపురం తాలూకా తాడేశ్వరంలో ఈ నెల 10 వ తేదీన శ్రీ పి. వెంకట్రాజుగారి అధ్యక్షతన కేసినుండి బహిరంగసభ జరిగింది. శ్రీ చెలికాని రామారావుగారు పార్లమెంటులో తమ అనుభవాలను వివరించారు. శ్రీ పసగ రామన్నగారు మాట్లాడినతర్వాత మాచవరం యువజనసంఘం వారిచే 'అగ్ని పరీక్ష' అను నాటిక ప్రదర్శింపబడింది.

పల్లెకోన

రేపల్లెతాలూకా భట్టిప్రోలుసంఘం పల్లెకోనలో యీ నెల 6వ తేదీన డాక్టర్ యం. వి. మూర్తిగారధ్యక్షతను సమావేశమయింది. శ్రీ చక్రాల సుబ్బరాజు, గాదిరాజు రామకృష్ణ, తిరుపతిరాజుగారలు ఉపన్యసించారు. ఆరుర్లసామాజాయక భూమిని గూర్చి రాష్ట్రసంఘం చేస్తున్న కృషిని వివరించి నిధివసూలుకై విజ్ఞప్తిచేయగా పల్లెకోన గ్రామం తరపున 116 రూపాయలు వసూలు అయింది.

పెండ్యాల

తణుకు తాలూకా పెండ్యాలలో ఈ నెల 7 వ తేదీరాత్రి శ్రీ నెక్కలపూడి రామారావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ వంక సత్యనారాయణగారు పెండ్యాల అంకజమీందారు రైతులపైసాగిస్తున్న జోర్జ్యాలను నిరసిస్తూ ప్రసంగించారు. తరువాత జిల్లా రైతునాయకులు శ్రీ అన్నే వెంకటేశ్వరరావుగారిపై హింసాకాండ జరిపిన పోలీసులను ప్రభుత్వం విచారించి శిక్షించాలని కోరుతూ తీర్మానించబడింది. పాక్-అమెరికా సైనికసంధికి నిరసన తెలియజేశారు.

పెదఆరుపుపల్లి

కృష్ణాజిల్లా పెదఆరుపుపల్లి గ్రంథాలయ వార్షికోత్సవం ఈ నెల 9 వ తేదీన జరిగింది. శ్రీ నర్రా సీతారామాంజనేయులుగారు అధ్యక్షులుగాను, శ్రీ సీతారాజు వెంకటకృష్ణశర్మగారు కార్యదర్శిగానుఎన్నుకోబడ్డారు. రాత్రి 8 గంటలకుజరిగిన బహిరంగసభకు శ్రీ చలసాల ధర్మారావుగారు అధ్యక్షతవహించారు. శ్రీ పాతూరి నాగభూషణంగారు ఉపన్యసించిన తరువాతి 'ఆడదు', 'ప్రేక్షకులు' అను నాటికలు ప్రదర్శింపబడ్డాయి.

పెదకూరపాడు

గుంటూరుజిల్లా పెదకూరపాడులో ఇటీవల నిప్పంటుకొని సుమారు వంద యిండ్లు కాలిపోయాయి. స్థానిక కవి బ్రహ్మ సాహిత్యోపదేశకులు, గ్రామముఖ్యులు కొందరు, అగ్నిబాధితులకు కాలు నివారించి తాత్కాలికంగా తోడ్పడ్డారు.

తుని

తుని పంచాయితీబోర్డు పనివారు ఇటీవల సమ్మెచేసి బోర్డు ఆమోదించిన ఇంక్రిమెంటు తీర్మానాన్ని ప్రభుత్వం అంగీకరించి పుస్తకపు చేయాలని కోరారు. ఇతర కోర్కెలపైకూడా తీర్మానాలు చేశారు.

పొన్నూరులో అగ్నిప్రమాదం

పొన్నూరు, జూన్ 14

[illegible] పొన్నూరు 12 వ [illegible] నిన్నరాత్రి [illegible] ఇండ్లు [illegible] సుమారు ఇరవై వేల రూపాయలు [illegible] అంచనా వేస్తున్నారు.

విజయవాడ విశేషాలు

మృతవీరుల స్మారక దినోత్సవం

ఈ నెల 18 వ తేదీన సత్యనారాయణపురంలో

విజయవాడ, జూన్ 16

విజయవాడ మృతవీరులు కనకయ్య, అప్పారావు, వీరయ్య, బెల్లంపు శోభనాద్రి, అనువర్లపూడి సీతారామరావు, చలసాని కాంచనరావు, పర్వతనేని సత్యనారాయణ, కోనేరు మల్లిఖార్జునరావుగార్ల స్మారక దినోత్సవం ఈ నెల 18 వ తేదీన జరుగుతుంది.

ఉదయం 5 గంటలకు సీతన్నపేట నుండి ప్రభాత్ ఫేరీ, సాయంత్రం 5 గంటలకు గవర్నరుపేట కమ్యూనిస్టు కమిటీ ఆఫీసునుండి ఊరేగిం

"అణు ఆయుధాలతో అయుత్తం కావాలి"

ప్రపంచయుద్ధాన్ని ఆపేందుకు బ్రిటిష్ రక్షణశాఖామంత్రికి తోచిన ఉపాయం!

లండన్, జూన్ 16

"ఆగ్నేయ ఆసియా సమైక్యతను ఆసియా మిత్రులకు యిష్టమైన విధంగా కాపాడేందుకు నేను చేయగలిగినదంతా చెయ్యాలంటే వారితోపాటు మనకు గూడ బాధ్యత వున్నదనే నా ఉద్దేశం"అని ఈవేళ బ్రిటిష్ రక్షణశాఖామంత్రి ఫీల్డ్ మార్షల్ ఎర్ల్ అలెగ్జాండర్ అన్నాడు.

అలెగ్జాండర్ యింకా యిలా అన్నాడు :

"ప్రస్తుత ప్రపంచంలోవున్న వుద్రిక్తతను తగ్గించేందుకు మన విదేశాంగమంత్రి జెనీవా సమావేశంలోనూ, జెనీవా సమావేశంలోనూ చేయగలిగినదంతా చేశాడు.

"కాని కమ్యూనిస్టుల ప్రధాన వుద్దేశాలలో చెప్పుకోద్గ మార్పులు జరిగిన సూచనలేమీ ఈ సమావేశాల్లో కన్పించలేదు. ప్రపంచం అంతటా వారి పలుకుబడినే స్థాపించుకోవాలని వాళ్ళింకా ప్రయత్నిస్తూనే వున్నారు. ఇందుకు ప్రపంచయుద్ధాన్నొక్కదానిని మినహాయించి, యే వైశాసరే చేసేందుకు వాళ్లు సిద్ధంగా వున్నారు. ఈ విషయాన్ని గుర్తించినట్లుగా మనం మాట్లాడితే మంతా గాని, నటించినంత మాత్రానగాని ఈ వున్న విషయం మారబోదు.

"ప్రస్తుత పరిస్థితుల్ని పరిశీలించిన మీదట సైనికంగా మనం తీసికోవలసిన నిర్ణయాలు కొన్ని వున్నాయి. పశ్చిమ రాజ్యాలన్నీ అణు ఆయుధాలను సేకరించుకుని అభివృద్ధి చెయ్యాలి.

"హైడ్రోజెన్ బాంబు ఇందుకు బాగా వుపయోగిస్తుంది. ఎవరైశాసరే అణు ఆయుధాలతో యుద్ధాన్ని ప్రారంభించేది యింక అంతకంటే గత్యంతరం లేనప్పుడే.

"ఈ ప్రచ్ఛన్న యుద్ధం సాగేంతకాలమూ మనము శ్రద్ధవహించాల్సిన విషయాలు రెండు వున్నాయి : కామన్వెల్త్ దేశాల ఐకమత్యాన్నీ, పశ్చిమ రాజ్యాల మైత్రినీ దృఢతరం చేసుకోవాలన్నది మొట్ట మొదటిది; రెండవది అవసరమైన ఆయుధాలతో ఆయుత్తం కావటం.

"కామన్వెల్త్ దేశాల ఐకమత్యాన్ని గురించీ, ప్రత్యేకించి పాశ్చాత్య రాజ్యాల మైత్రిని గురించి బాధపడవలసిన పని లేదని అనుకునేవాళ్లు కొంతమంది వున్నారు.

బ్రిటన్ ఒక మధ్యమార్గాన్ని అవలంబించాలనీ, ఈ మైత్రి ఆమైత్రి అంటూ బాధరబందీలో పడగూడదనీ, బ్రిటన్ మధ్యమార్గాన్ని అవలంబించ కలదనీ కొందరునూచిస్తున్నారు. భౌగోళికంగా చూస్తే ఈ అభిప్రాయం వాస్తవికమైనదీ కాదు; ఆచరణయోగ్యమూ కాదు.

"మానవ ప్రపంచ సంగ్రామాన్ని, మనం చెబుతూన్నట్లుగా, నిజంగానే ఆపదలచుకున్నట్లయితే అదే వుద్దేశం వున్న మిగతా దేశాలతో మనం ఐక్యం కావలసివుంది.

బజారు ధరలు

విజయవాడ, జూన్ 17

(మధ్యాహ్నం 4.1-0)

బంగారం ధరలు

	రు.	అ.	పై
మేలిమి : తోలా	83	4	0
మాసా	82	0	0
నగరము	58	4	0
వెండి : 100 తులములు	158	0	0
1 తులము	1	10	0

ధాన్యం ధరలు

24 సెంబరు	22	0	0
వంకసన్నాలు	20	4	0
12 సెంబరు	19	12	0
అక్కుళ్ళు	19	8	0
తమలపు	19	4	0
కొబ్బామిడి	19	4	0

బియ్యం ధరలు

24 సెంబరు	55	0	0
వంకసన్నాలు	47	0	0
12 సెంబరు	45	8	0
అక్కుళ్ళు	45	0	0
తమలపు	44	8	0
కొబ్బామిడి	44	8	0

అపరాల ధరలు

మినుములు 240 పౌ	39/-	40	0	0
కందులు	21/-	22	0	0
నల్లపెసలు (మాగాని)	30/-	31	0	0
పచ్చపెసలు 280పౌ॥	28/-	29	0	0
పచ్చపెసలు (పొట్టవి)	30/-	33	0	0
శెనగలు (జేశవాళి)		34	0	0
ధనియాలు 90 పౌనులు		26	0	0
ఉలవలు	26/-	29	0	0
ఆముదాలు		30	0	0
పంచదార (ఉయ్యూరు)		86	0	0
బెల్లం మణుగు		6	4	0
మిర్చి జేశవాళి మణుగు	24/-	25	0	0
మిర్చి సైజాము	18/-	20	0	0

వేరుశనగ ధరలు

వేరుశనగపప్పు 177 పౌనులు	54	0	0
,, నూనె మణుగు	13	8	0
,, కేక్ 160 పౌనులు	16	8	0
,, మడ్డిపిండి 160 ,,	19	0	0
కొబ్బరికాయ 1000 అమలాపురం	145	0	0
ముక్తేశ్వరం ,,	155	0	0
పాలకొల్లు ,,	140	0	0
కొబ్బరినూనె డబ్బా	28	8	0
పసుపు పుట్టి	260	0	0
నుంచులు 100	103	8	0
నీరుఉల్లిసొయలు మణు॥	1	9	0
వెల్లుల్లి మణుగు	4	8	0

అమ్మకమునకు నివేశస్థలం

పటమట గ్రామంలో బందరు రోడ్డును ఆనుకొని 39 వ మైలురాయి వద్దనున్న నా భూమి షుమారు యు. 3.75 ట్లు నివేశస్థలం క్రింద విక్రయించ దలచుకున్నాను. నివరాలకు సి. సి. రెడ్డి, తిరుకుళ్ళకుండ్రం. (రయా) చెంగల్పట్టు అడ్రస్‌కు వ్రాసి తెలుసుకోగలరు.

నాయకుల చిత్రాలు

(1) అజయఘోష్, (2) [illegible], (3) రాజేశ్వరరావు, (4) సుందరయ్య, (5) రావి నారాయణరెడ్డి, (6) మద్దుకూరి చంద్రశేఖరరావు, (7) మాకినేని బసవపున్నయ్య, (8) నాగిరెడ్డి, నాయకులఫోటోలు మంచి ఆర్టుపేపరుమీద 6"×8" సైజులో కలవు. ఫోటో 13 0-4-0 రూ॥ దొరకును. 50% అడ్వాన్సు చెల్లించిన వి. పి. ద్వారా పంపించెదము. ఏజంట్లకు 25% కమీషన్ కలదు.

యమ్. రాఘవయ్య, ఫోటోగ్రాఫర్, మొగల్రాజపురం, విజయవాడ.

ఆంధ్ర దేశంలో పంచాయితీలు

సభ్యులు ప్రవేశపెట్టాలని ప్రభుత్వ యోచన

కర్నూలు, జూన్ 17

ఆంధ్రదేశ పంచాయితీల నిర్వహణ విషయమై సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రయత్నిస్తున్నామని స్థానిక శాఖా మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు నేడు పత్రికల వారికి తెలియజేశారు. పంచాయితీల నిర్వహణ ప్రస్తుతం స్థానిక శాఖ, విద్యా శాఖ, ప్లాన్ బర్గ్స్, ప్లాన్ హెల్పు మున్నగు శాఖలమధ్య విభజితమై ఉన్నదని వీటన్నిటినీ స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్ క్రిందికి తీసుకురావాలని యోచిస్తున్నామని అన్నారు.

పంచాయితీల పనులను ఇంజనీరింగ్ నిబంధికి అప్పజెప్పాలనికూడా అనుకుంటున్నామనీ, ఈ విషయంలో సమాచారం కోరుతు చీఫ్ ఇంజనీరుకు వ్రాశామని తిమ్మారెడ్డిగారు తెలిపారు. ప్రతిజిల్లాకు ఒక సర్కిల్ బర్గ్స్ సూపర్‌వైజర్, కృష్ణా, గుంటూరులాంటి పెద్ద జిల్లాలకు అసిస్టెంటు ఇంజనీరు వుండవచ్చునన్నారు. ప్రతిగ్రామానికి పంచాయితీ వుండాలనికూడా తాము అభిప్రాయ పడుతున్నామని, ప్రస్తుతం రాష్ట్రంలో 16000 గ్రామాలుండగా 3600 గ్రామాలలో మాత్రమే పంచాయితీ లున్నవని అన్నారు. (వి. వి.)

శాసన సభల్లో స్థానాల, ప్రతిపక్ష నాయకుల గుర్తింపు సమస్య

అఖిల భారత శాసన సభాధ్యక్షుల సమావేశ తీర్మానాలు

శ్రీనగర్, జూన్ 16

శాసనసభల్లోని ప్రతిపక్షాలన్నింటిలోకి పెద్దపార్టీ నాయకుడినే ప్రతిపక్షనాయకుడుగా గుర్తించాలని నేడు అఖిల భారత శాసనసభాధ్యక్షుల సమావేశం నిర్ణయించింది.

గత మూడు రోజులుగా జరుగుతున్న వివిధ రాష్ట్రాల శాసనసభల, లెజిస్లేటివ్ కౌన్సిళ్ళ అధ్యక్షుల, ఉపాధ్యక్షుల సమావేశం నేటితో సమాప్తమైంది.

ప్రజాసభ స్పీకర్ శ్రీ జి. వి. మవలంకర్ అధ్యక్షతను జరిగిన ఈ సమావేశంలో 14 అంశాలుగల ఎజెండాను చర్చించారు.

శాసనసభల, కౌన్సిళ్ల కార్యదర్శులు జూన్ 31 వ తేదీన సమావేశమై భారత పార్లమెంటరీ సర్వీసును ఏర్పరచే సమస్యను గురించి చర్చించుతారు. తమ నిర్ణయాలను ఆ తరువాత వారు శాసన సభాధ్యక్షుల సమావేశానికి నివేదిస్తారు.

ఈ వేళ జరిగిన శాసనసభాధ్యక్షుల సమావేశంలో ఆయిదు అంశాలను వచ్చారని నిర్ణయాలు తీసుకొన్నారు. అందులో ప్రధానమైనది ప్రతిపక్ష నాయకుని గుర్తించే సమస్య.

శాసనసభలలో గల వివిధ ప్రతిపక్షాలు, గ్రూపులు సమిష్టిగా ఒక పార్టీకి చెందిన నాయకుణ్ణి ప్రతిపక్ష నాయకునిగా అంగీకరించలేని పరిస్థితులలో ఉన్న పార్టీలలో పెద్ద పార్టీ నాయకుణ్ణి ప్రతిపక్ష నాయకుడుగా గుర్తించాలా లేక ప్రతిపక్ష నాయకుడు లేకుండానే శాసనసభ వ్యవహారం సాగించాలా అన్న సమస్యను సమావేశంలో చర్చించారు.

శాసనసభలో అసలు పార్టీలుగా గుర్తించడానికి ఈక్రింది మూడు మార్గాలను నిర్ణయించారు :

ఒకటి : ఆపార్టీ ఏదో ఒక కార్యక్రమంపై ఎన్నుకోబడి ఉండాలి. ఆ పార్టీకి ఒక సిద్ధాంతముండాలి.

రెండు : ఆ పార్టీకి శాసనసభలోనూ, వెలుపలాకూడా ఒక నిర్మాణయంత్రమైన సంస్థ ఉండాలి.

మూడు : ఆపార్టీకి సభలలోగోరంగా నిర్ణయించబడినంత సంఖ్యా బలం ఉండాలి.

కోరంగా నిర్ణయించబడిన సంఖ్యకు తక్కువగా ఉన్నప్పటికీ పైన వివరించిన ఇతరమార్గాలన్నిటినీ కలిగిఉన్న పక్షంలో ఆ పార్టీని శాసనసభలో ఒకగ్రూపుగా గుర్తించవచ్చునని సమావేశం అంగీకరించింది.

ప్రతిపక్షాలలోని పెద్దపార్టీ నాయకుడినే శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా గుర్తించాలని సమావేశం నిర్ణయించింది. అధికారంలో వున్న ప్రభుత్వం వోడిపోయినపక్షంలో ప్రతిపక్ష నాయకుడు ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని నిర్మించగలస్థితిలో వుండాలని కూడా సమావేశం అభిప్రాయ పడింది.

పార్లమెంటరీ కమిటీలకు సంబంధించిన రూల్సు అన్ని రాష్ట్ర శాసనసభలలో ఒకేరకంగా ఉండాలనికూడా సమావేశం నిర్ణయించింది. పార్లమెంటులో అనుసరించే రూల్సునే రాష్ట్ర శాసనసభలలో అనుసరించాలి.

శాసనసభాధ్యక్షుల వచ్చే సమావేశం 1955 లో సౌరాష్ట్రంలో జరపడానికి నిర్ణయించారు.

ఆంగ్లో - అమెరికన్ స్నేహ సంబంధాలు

దృఢతరం చేయటమే వాషింగ్టన్ సమావేశ ఆశయమని ఐసెన్‌హోవర్

పత్రికా విలేఖరులతో అమెరికన్ అధ్యక్షుని గోష్ఠి

వాషింగ్టన్, జూన్ 16

"వచ్చేవారం బ్రిటిష్‌ప్రధాని చర్చిల్‌తో వాషింగ్టన్‌లో జరుగబోయే సంభాషణలలో, ఆంగ్లో-అమెరికన్ దేశాల స్నేహసంబంధాల్ని దృఢతరం చేసేందుకు ప్రయత్నిస్తాను"అని అమెరికా అధ్యక్షుడు, ఐసెన్ హోవర్, పత్రికా విలేఖరులతో ఈవేళ చెప్పాడు.

వచ్చేవారం వాషింగ్టన్‌లో చర్చిల్ ఈడెన్‌లతో తాను చేయబోతూన్న సంప్రతింపుల్ని గురించి ఐసెన్‌హోవర్ ఇంకా యిలా మాట్లాడాడు :

"ఈ వాషింగ్టన్ సంభాషణలలో పెద్ద విశేషమేమీ లేదు. అమెరికా, బ్రిటన్లకు సంబంధించిన ప్రతి అంతర్జాతీయ విషయాన్ని గురించీ మామూలుగా మాట్లాడుకుంటాం.

"అమెరికా, బ్రిటన్ దేశాలు చాలా సన్నిహితంగా వుండాలనే వారిలో సర్ విన్‌స్టన్ చాలా ప్రముఖ్యుడు. ఈ విషయంలో ఆయనకంటె గట్టిగా మాట్లాడేవ్యక్తి మరొకరు లేరనే నా వుద్దేశం.

"ఈ ఆంగ్లో అమెరికన్ స్నేహ సంబంధాల్ని గురించి మాట్లాడేప్పుడు నాకోవుదాహరణ తట్టుతోంది. వాషింగ్టన్‌లో పోటామాక్ నదిమీద ఒక వంతెనవుంది. ప్రతిరోజూ ఆవంతెన మీదుగాఅనేకమంది దాటుతూంటారు. అందులో విశేషమేమీ లేదు. కాని, ఆ వంతెన పడిపోతే అప్పుడది వొక విశేషమే అవుతుంది మరి.

"అలాగే ఇప్పుడు నేనూ, విన్‌స్టన్ చర్చిల్, కలిసి సంభాషించుకుంటున్నామంటే, అందులో విశేషం యేమీ లేదు. బ్రిటన్, అమెరికాల మధ్యవున్న స్నేహసంబంధాల్ని దృఢతరం చేసేందుకే మేం సమావేశం అవుతున్నాం.

"నేనూ, విన్‌స్టన్ చర్చిల్ అనేక మార్లు ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకొంటూ వుంటాం. ఈ మధ్య ఒకసారి ఇద్దరమూ వ్యక్తిగతంగా కలుసుకునేట్లయితే, ఈ రెండు దేశాలమధ్య భేదాభిప్రాయాలు యేర్పడ్డాయని కొందరు చేస్తూన్న ప్రచారానికి చోటులేకుండా చేసిన వాళ్ళం అవుతామని చర్చిల్ సూచించాడు. ఇలాంటి కట్టుకథలు పుభయులకూ శత్రువులైన వారికే వుపయోగిస్తాయనికూడా చర్చిల్ అన్నాడు.

"ఈ సమావేశం సాధ్యమైనంత హాయిగానూ, మామూలుగానూ చక్కని వాతావరణంలో జరగాలని నేను ప్రయత్నిస్తాను."

"చర్చిల్ వాషింగ్టన్‌లో వుండగానే మీరిద్దరూ కలిసి పత్రికా విలేఖరుల గోష్ఠిని ఏర్పాటుచెయ్యకూడదా?" అని ఒక విలేఖరి ఐసెన్ హోవర్‌ను ప్రశ్నించాడు.

"అలాంటి గోష్ఠిని గురించి నేను ఆలోచించలేదు. ఐనా నా పూర్వకాలపు మిత్రుణ్ణి బలవంతం చేస్తానే అని ముందుగానే నేనెట్లా చెప్పేది అంటూ ఐసెన్‌హోవర్ నవ్వాడు.

పార్టీ నాయకులతో ఐసెన్‌హోవర్ సమావేశం

మొదటివారం జరుగుతుందని ప్రకటన

వాషింగ్టన్, జూన్ 16

అమెరికను కాంగ్రెసులోని రిపబ్లికన్, డెమాక్రటిక్ పార్టీల నాయకులను ఆహ్వానించి వచ్చేవారంలో, జెనీవా చర్చల వైఫల్యం, తదనంతర కర్తవ్యం గురించి మాట్లాడదలచానని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడు పత్రికా విలేఖరుల సభలో చెప్పాడు. సభా విశేషాలను వివరించేటందుకై అమెరికా ప్రతినిధివర్గ నాయకుడు బెడెల్ స్మిత్ వాషింగ్టన్‌కు వస్తున్నాడనికూడా ఆయన ప్రకటించాడు.

కొరియా చర్చల వైఫల్యం వలన భవిష్యత్తు ఏమవుతుంది? కొరియా ఐక్యత మాటేమిటి? అక్కడున్న అమెరికా సైన్యాల భవిష్యత్తు ఏమవుతుంది? అని ఒక విలేఖరి ప్రశ్నించగా అసలు కొరియా సమావేశంలో ఏం జరిగిందో తాను తెలుసుకోవలసి వున్నదనీ, బెడెల్ స్మిత్ వచ్చి వివరాలు చెప్తే తప్ప తానేమీ చెప్పలేనని ఐసెన్‌హోవరు సమాధానం ఇచ్చాడు.

ఇప్పుడు జెనీవా సభ విఫలమయినట్లు కొరియా యుద్ధంలో పాల్గొన్న పదహారు రాజ్యాలూ ఐ. రా. స. కు తమ ప్రయత్న వైఫల్యాన్ని గురించి రిపోర్టు పంపించాలని వుందని అప్పుడు ఐ. రా. స. ఏం చర్య తీసుకోగలదో తాను చెప్పలేననీ అయిన చెప్పాడు.

పార్లమెంటు సమావేశం ఆగస్టు 23 న ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 16

ప్రజాసభ, రాజ్యసభలు ఆగస్టు 23 వ సమావేశమవుతాయని రాష్ట్రపతి ప్రకటించారు.

దుగ్గిరాల ఉపఎన్నిక

(1 వ పేజీ తరువాయి)

గొట్టాలని కాంగ్రెసు వారులు చేస్తున్న ప్రయత్నాలు వెనుకనున్నా యనే వదంతులు ముమ్మరంగా, కృష్ణాపురం, కొల్లిపర, దుగ్గిరాల, కొలకలూరు, వంగవీటిలగు మొదలైన అన్ని కేంద్రాలలోనూ యీ విషయం స్పష్టంగా కానవస్తోంది.

పత్రాయిపాలెంలో మంత్రి పట్టాభి రామారావు, పళ్ళంరాజుగారిల మీటింగులకు 16 వ తేదీ రాత్రి 200 మంది వస్తే కమ్యూనిస్టుల మీటింగుకు 2 వేల మంది వచ్చారు. నందివెలుగులో పట్టాభి రామారావుగారి మీటింగుకు 200 వస్తే కమ్యూనిస్టుల మీటింగుకు 1500 వచ్చారు. 16 వ తేదీ రాత్రి కొల్లిపరలో గోపాలరెడ్డిగారి మీటింగుకు 500 వస్తే బసవపున్నయ్యగారి మీటింగుకు 5 వేలమంది వచ్చారు.

అభివృద్ధి నిరోధకులైన పెత్తందారులు అనేకరకాల వత్తిడి తెచ్చి మొఖమాట పెట్టటం ఒకవైపున, ప్రజలు కాంగ్రెసును ఓడించి కమ్యూనిస్టుపార్టీని గెలిపించాలనటం మరో వైపున కన పడుతూంది.

ఇప్పటికే డబ్బులిస్తారని పుకారులు బయలుదేరాయి. ఎటూ ఓట్లివ్వకుండా గైర్‌హాజరైతే ఓటుకు 2 రూపాయలిస్తామనీ, ఓటుకాగితం జేబులో పెట్టుకొని తమ చేతికి తెచ్చియిస్తే 5 రూపాయలు యిస్తామనీ అంటున్నట్లు వినికిడి. మున్నంగిలో కొందరు వ్యవసాయకూలీలకు బియ్యం కొలిస్తే దానిపై పెద్ద రభస అయింది. వారిలోవారే చీవాట్లు పెట్టుకున్నారు. ధనలక్ష్మిని పలికించి కడసారి ప్రయత్నం చేయాలనే పిచ్చి భ్రమలో ఎంత వరకు దిగుతారో చూడాల్సివుంది.

శ్రీ కృష్ణమీనన్‌కు 'డాక్టర్ ఆఫ్ లా' డిగ్రీ ప్రదానం

గ్లాస్గో, జూన్ 16

ఐ. రా. స. లో భారతదేశ శాశ్వత ప్రతినిధి, వి. కె. కృష్ణమీనన్‌కు, గ్లాస్గో యూనివర్సిటీవారు 'డాక్టర్ ఆఫ్‌లా' అనే డిగ్రీని గౌరవప్రదంగా బహూకరించారు.

ప్రాచ్య, పాశ్చాత్యదేశాల మధ్య 'నిజమైన రాయబారి'గా పని చేశాడనీ, ఈయన కృషి ఇండియా పాకిస్తాన్లలో స్వపరిపాలన యేర్పడేందుకూ, కామన్వెల్త్ సంబంధాలు చెడిపోకుండా నిలబడేందుకూ చాల వరకు కారణమనీ ఈ సందర్భంలో పేర్కొనబడింది.

ఇలాంటి గౌరవాలనందుకున్న వారిలో శ్రీ కృష్ణమీనన్ ఇరవయ్యోవాడు.

అమెరికా దేశంలో యుద్ధ వాతావరణం

కృతకంగా సృష్టించేవారిని నిరసిస్తూ మాజీ అమెరికన్ రాయబారి ప్రసంగం

కేంబ్రిడ్జ్, జూన్ 16

"లేనిపోని భయాలు పెట్టుకుని, అమెరికన్లందరూ దిగులుపడిపోయి హాస్యాస్పదంగానూ, ప్రమాదకరంగానూ ప్రవర్తిస్తున్నారు" అని ఇదివరకు రష్యాలో అమెరికన్ రాయబారిగా పనిజేసిన జార్జి కెన్నాన్, రెడ్‌క్లిఫ్ కాలేజీ పట్ట ప్రదానోత్సవంలో ప్రసంగించాడు.

జార్జి కెన్నాన్ ఇంకా యిలా అన్నాడు:

"మనకు తామే నాయకులై కూర్చున్న కొందరు ప్రాస్వదృష్టిగల వాళ్ళే మూలాన అమెరికన్ సైనికులు కదకపోతున్నాయి. అందుచేత చరిత్ర మనమీద పెట్టిన కర్తవ్యాలనుగూడా నిర్వహించలేని దుస్థితిలో పడిపోయింది మన జాతి.

"సోవియట్ రష్యాతో మనకున్న వైరుధ్యాలనుగురించి భీతిపడవలసిన అవసరం యేమీలేదు. ఈ వైరుధ్యాలుండడం మంచిదికాదని నేనూ అంటాను. కాని వీటిని పరిష్కరించుకునేందుకుగాని, ఈ యిరుపక్షాలలో దేనికైనా సరే లాభం కలిగేందుకుగాని, ఇంకో ప్రపంచ సంగ్రామం సహాయం చెయ్యగలదని నేనెరుగకప్పుడూ అనుకోలేదు; ఇప్పుడూ అనుకోవడంలేదు.

"కాని మనదేశంలో ప్రజలుమాటూ యీ యుద్ధంవైపుకే తొయ్యబడుతున్నారు. వాళ్ళ కష్టాలకూ, జీవితాలకూ అణుఆయుధాలతో చేసేయుద్ధమే చరమవాక్య మౌతుందని ప్రజలందరూ అనుకునే వాతావరణం మనదేశంలో సృష్టించబడింది. ఇదంతా చూస్తూంటే నాకు చాలా విచారం కలుగుతోంది."

కోయంబత్తూరు, జూన్ 16

ప్రయివేటు పరిశ్రమదారులు సంఘానికి ఉపయోగకరంగా వున్నంతవరకు పరిశ్రమలను జాతీయం చేయడం జరగదని ఆర్థిక మంత్రి దేశముఖ్ నే డిక్కడ తెలియజేశారు.

శ్రీ దేశముఖ్‌కు కోయంబత్తూరు వాణిజ్యమండలివారు నివేదిక సమర్పిస్తూ పరిశ్రమలను జాతీయం చేసే సమస్యపై విస్పష్టమైన ప్రకటనను కోరగా ఆయన పై విధంగా సమాధానమిచ్చారు.

రక్షణ సైన్యాధికారులతో చర్చిల్ సంప్రతింపులు

వాషింగ్టన్ చర్చలకు ప్రాతిపదికగా

లండన్, జూన్ 16

వచ్చేవారం అమెరికన్ అధ్యక్షుడైన ఐసెన్‌హోవర్‌తో జరిగే సంభాషణలకు ప్రాతిపదికగా బ్రిటన్‌లోని రక్షణ సైన్య ఉన్నతాధికారులతోనూ, రక్షణ సైన్య మంత్రితోనూ, బ్రిటిష్ ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్ ఒకసమావేశాన్ని యేర్పాటు చేశాడు.

ఈ వాషింగ్టన్ సంప్రతింపులలో బ్రిటిషు విదేశాంగమంత్రి ఆంథోనీ ఈడెన్ కూడ పాల్గొనబోతున్నాడు. జెనీవా సమావేశం ఎలాగూ విఫలమయినట్లే కన్పిస్తూంది కాబట్టి, ఈవాషింగ్టన్ సంప్రతింపులలో ఒక పాశ్చాత్య సమష్టి విధానాన్ని రూపొందించేందుకు ప్రయత్నాలు జరుగుతాయని అనుకుంటున్నారు.

బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, అమెరికా, ఫ్రాన్సు దేశాలకు చెందిన ఉన్నత సైనికాధికారులు వాషింగ్టన్‌లో సమావేశమై చేసిన నిర్ణయాలను గురించి, ఈవారం చర్చిల్ పిలిచిన సమావేశం పునరాలోచన జరిపింది.

ప్రాచ్య,పాశ్చాత్య దేశాలసమావేశం జరిపేందుకు బ్రిటిష్ ప్రధాని ఇప్పుడే ప్రయత్నిస్తాడని ఏఅధికార వార్తలూ చెప్పటంలేదు.

కాని ఈసందర్భంలో గుర్తుంచుకోవలసిన విషయం వొకటుంది: గత ఏప్రిల్ 5 వ తేదీన, చర్చిల్-ఐసెన్‌హోవర్-మాలెంకోవ్‌ల సమావేశాన్ని ఏర్పరచేందుకు బ్రిటిషు ప్రభుత్వం శ్రద్ధ వహించాలంటూ ప్రతిపక్షం చేసిన ప్రతిపాదనను బ్రిటిషు ప్రభుత్వం అంగీకరించింది. ఈప్రతిపాదన హైడ్రోజెన్ బాంబును గురించి జరిగిన చర్చలలో చేయబడింది. కాని ఈసమావేశాన్ని ఎప్పుడు ఎట్లా ఏర్పరచాలనే విషయాన్ని బ్రిటిషుప్రభుత్వమే నిశ్చయించుకుంటుందట.

ఐ. రా. స. కు రిపోర్టు

పదహారు రాజ్యాల ఉపసంఘం నియామకం

జెనీవా, జూన్ 16

కొరియా యుద్ధంలో పాల్గొన్న 16 రాజ్యాల ప్రధానోద్యోగులు నేడు సమావేశమయి ఒక వుపసంఘాన్ని ఎన్నుకొని, జెనీవాలో జరిగిన కొరియా సమావేశఫలితంమీద రిపోర్టును తయారు చేసే బాధ్యతను వారికి వప్పచెప్పారు

ఈ సంఘంవారు ఐ.రా.స. కార్యదర్శి హామర్ షెల్డుకు తమ రిపోర్టు నందచేస్తారు. సోవియటు యూనియను తన రిపోర్టును వేరే పంపుతుంది.

ఐ. రా. స. రాజ్యాల సభకు నేను కొరియా హాజరుకాలేదు.

నగరంలో సినిమాలు
18—6—54

శ్రీదుర్గాకళామందిరం
శాంతారాంగారి
తీనబత్తీ - చార్‌రాస్తా
సంధ్య, కరన్‌దివాన్
2 ఆటలు

శ్రీఈశ్వరమహాల్
మంగళగిరి కొడుకులు
కన్నాంబ, శ్రీరామ్, జానకి
2 ఆటలు

శ్రీవిజయ టాకీస్
దులారి
మధుబాల, సురేష్, గీతాబాలి
2 ఆటలు

శ్రీవీలామహాల్
పంచరంగుల చిత్రం
To Night and Every Night
రాత్రి రాణి
3 ఆటలు

శ్రీలక్ష్మీటాకీస్
బ్రతుకు తెరువు
నాగేశ్వరరావు, సావిత్రి, రంగారావు
4 వ వారం 2 ఆటలు

శ్రీమారుతిసినిమా
పూజా
భరత్‌భూషణ్, పూర్ణిమ
మ్యాటినీతో ప్రారంభం

శేష్ మహాల్
SHART షర్ట్
శ్యాను, దీపక్, శశికళ
3 ఆటలు

గుంటూరు సినిమాలు

శ్రీలక్ష్మీపిక్చర్ ప్యాలెస్
రైతు బిడ్డ
రెండు ఆటలు

ప్రభాకర్ టాకీస్
శాంతి
గో॥ సుబ్బారావు, సావిత్రి, పేకేటి
2 ఆటలు

వర్మా ఫిల్మ్సు పూజా (హిందీ)

★ భరత్‌భూషణ్ ★ పూర్ణిమ ★ శకుంతల
★ ఓంప్రకాష్ ★ ఉల్లాస్ ★ హీరాలాల్

మ్యూజిక్ : శంకర్ & జైకిషన్

నేడే చూడండి

విజయవాడ - శ్రీ మారుతీ
19 వ తేదీ నుండి
విశాఖపట్టణం - ప్రభాత్
మిగతా కేంద్రాలలో త్వరలో విడుదల

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త:— కాట్రగడ్డ రాజగోపాలరావు—ముద్రణ : స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, బకింగ్ హాంపేట, విజయవాడ. సంపాదకవర్గం :— మోటూరు హనుమంతరావు, [అధ్యక్షులు] కంఠంపాటి సత్యనారాయణ, కాట్రగడ్డ రాజగోపాలరావు